అమృతాంజనము
అన్ని నొప్పులకు దివ్యామృతము

ఆంధ్రపత్రిక

1895 నుంచి నిర్దుష్టమైన వజ్రముల కొరకు
సురాజ్‌మల్స్
313, ESPLANADE, MADRAS-1

The Andhra Patrika - Madras సంపుటం 45. సంచిక 46 FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO శనివారం 17-5-1958 Reg. No. M. 1118 4 పుటలు 7 నయాపైసలు

కర్నూలువద్ద తుంగభద్రపైన వంతెన నిర్మాణ కృషిలో జాప్యం

రష్యాచే మూడవ స్పుత్నిక్ ప్రయోగం

బరువు అధికం: గురుత్వాకర్షణశక్తిపై విజయసాధన

భూమికి తిరిగి రాగల సూచన: శాస్త్రజ్ఞుల సంభ్రమాశ్చర్యాలు

మాస్కో, మే 15: రష్యా ఈ వేళ మూడవ స్పుత్నిక్‌ను అంతరిక్షంలోనికి విడిచినదని సోవియెట్ వార్తాసంస్థ 'టాస్' ప్రకటించినది. ఈ కృత్రిమ ఉపగ్రహం అప్పుడే భూమి చుట్టూ పరిభ్రమణ ప్రారంభించినది.

మూడవ స్పుత్నిక్ బరువు ముందు విడిచిన రెండు ఉపగ్రహాల బరువుకన్న అధికం. విచ్ఛిన్నంకాకుండా భద్రంగా భూమికి తిరిగివచ్చే విధంగా దీనిని నిర్మించారని తెలుస్తున్నది.

మూడవ స్పుత్నిక్ పరిభ్రమణరేఖ భూమికి 1880 కి.మీ. దూరం (1175 మైళ్లు) దూరంలో ఉన్నది. అది భూమి చుట్టూ తిరగడానికి 106 నిమిషాలు పట్టుతున్నది.

స్పుత్నిక్‌ను అంతరిక్షంలోనికి పంపడానికి ఉపయోగించిన రాకెట్ కూడా దాని పనుపరించి భూమిచుట్టూ తిరుగుతున్నది.

మూడవ స్పుత్నిక్ విడిచిపెట్టడం గురించి మాస్కో రేడియో ప్రకటన చేసినది. కాని దానిలో ఏమీనా ప్రాణి ఉన్న సంగతి ప్రస్తావించలేదు.

మూడవ స్పుత్నిక్‌లోని బాటరీలు పరిశోధనల బరువు 960 కిలో గ్రాములు (2,188 పౌన్లు). ఇది సూచి (కోన్) ఆకారంలో ఉన్నది. శబ్ద తరంగాలు ప్రసారంచేసే సాధనాలు (రేడియోల్స్) మిక్కిలియైనవే దానిబాడువు 3.57మీటరు (దాదాపు 12 అడుగులు). స్పుత్నిక్ అడుగుభాగం ఒక మూలనుంచి మరొక మూలవరకు దాదాపు ఆరు అడుగులు ఉన్నది. వ్యాసం దాదాపు 70 అంగుళాలు (1.78 మీటరు).

మూడవ స్పుత్నిక్ బరువు రెండవ స్పుత్నిక్ బరువుకన్న అరటన్ను ఎక్కువ. రెండవ స్పుత్నిక్‌లో లైయికా (కుక్క)ను ఉంచారు.

మూడవ స్పుత్నిక్ బరువు ఇంత అధికంగా ఉండడము, అగ్రాన్ని చాలా దిటంగా నిర్మించడము పరిశీలిస్తే, భూమిని తిరిగి చేరుకొనేటప్పుడు వాతావరణం తాకిడికి ముందు విడిచిన స్పుత్నిక్‌లవలె నిర్వీర్యం కాకుండా సురక్షితంగా భూమికి తిరిగి వచ్చేటట్లు చేయడానికి ప్రయత్నించేసినట్లు గోచరిస్తుంది.

ఇంతబరువు అయిన ఉపగ్రహాన్ని విడిచిపెట్టడంతో, గురుత్వాకర్షణ శక్తి ప్రభావం తటుకొనడంలో రష్యా వారు అభివృద్ధి సాధించినట్లుకూడా గోచరిస్తుంది.

అంతరిక్ష పరిశోధన

మూడవ స్పుత్నిక్ ప్రయోగం గురించి 'టాస్' ఇలా ప్రకటించినది: "అంతర్జాతీయ భౌగోళిక పరిశోధన కార్యక్రమాన్ననుసరించి సోవియెట్ యూనియన్‌లో మే 15 వ తేదిని మూడవ కృత్రిమ ఉపగ్రహాన్ని అంతరిక్షంలోనికి పంపడం జరిగినది.

"వాతావరణం గురించి అంతరిక్షం గురించి పరిశోధన కొనసాగించడమే మూడవ స్పుత్నిక్ ప్రయోగం లక్ష్యం."

స్పుత్నిక్‌లోని కొలతరికం ప్రసారక యంత్రాన్ని (ట్రాన్స్‌మిటర్) సూర్యకిరణాలలో శక్తినిగ్రహించే బాటరీలు పనుపుతున్నవి: ఈ యంత్రం '20 మెగా సైకిల్స్' లో కొలతలు ప్రసారం చేస్తున్నది. రష్యాయందు విడిచిన రెండు స్పుత్నిక్‌లకూడా 20 మెగా సైకిల్సులో నే ప్రసారం జేసినవి.

మూడవ స్పుత్నిక్ పంపిన కొలతలన్నిటిని మాస్కో రేడియో వేటి ఉదయం ప్రసారం చేసినది. ఈ శబ్ద సంకేతం మార్స్ 'ఎల్' అక్షరం సంకేతం. డాట్-డాట్-డాట్-డాట్.

స్పుత్నిక్‌లో రసాయన ఇంధనాలు ఉపయోగించే బాటరీలు, సూర్యకిరణశక్తి ఉపయోగించే బాటరీలు కూడా ఉన్నవని మాస్కో రేడియో ప్రకటించినది.

స్పుత్నిక్ ప్రసారంచేసిన శబ్ద సంకేతాలు అప్పుడే ప్రపంచంలో నాలుగోట వినపడినవి. లండన్‌లో తెల్లవారు 15 నిమిషాలకు వినపడినవి.

అమెరికాలోని రేడియో మరియు పరిశోధనాలయానికి చెందిన ఇంజనీరు డాక్టర్ అలెక్ హెచ్ మూడవ స్పుత్నిక్ భూమి చుట్టూ ఆరు నెలలపాటు పరిభ్రమిస్తుందని చెప్పారు.

మొదటి అంతరాలు బట్టి స్పుత్నిక్ భూమికి 150 మైళ్ళ దూరంలోనికి రాగలదని, దాని ప్రయాణం పెద్దదికావడంచేత కంటికి కనుపిస్తుందని డాక్టర్ హెచ్ చెప్పారు.

అంతపెద్ద ఉపగ్రహాన్ని అంతరిక్షంలోనికి పంపడానికి రష్యా 15 టన్నుల బరువుఉన్న రాకెట్ ఉపయోగించి ఉండాలని డాక్టర్ హెచ్ చెప్పారు.

స్పుత్నిక్ పరిభ్రమణరేఖ భూమధ్యరేఖకు 65 డిగ్రీలలో ఉన్నది.

స్పుత్నిక్ పరిభ్రమించే దూరంలో ఈ దినము సూచించిన వివరాలను సేకరించి అందచేయగలరు: వాతావరణ స్వరూపం, వాతావరణం ఒత్తిడి, 'వాజిన్ ఆయాన్స్' సమీకరణ. స్పుత్నిక్‌కు లభించే విద్యుచ్ఛక్తి ప్రమాణం, భూమిచుట్టూ విద్యుచ్ఛక్తి ప్రాణువుగా ఉండే ప్రాంతంలో ఒత్తిడి, భూమ్యాకర్షణశక్తి ప్రభావం, కార్య గోళం రేడియో ధార్మికశక్తి ప్రమాణం, కాస్మిక్ రేడియో ధార్మికశక్తి స్వరూపం, కాస్మిక్ కిరణాలలో ప్రోటానులు, ఉల్కలు, స్పుత్నిక్‌లోను పైనవుంటే వేడి.

స్పుత్నిక్‌లోని పరికరాల సహాయంతో ఖగోళ భౌతిక సమస్యలు భౌతిక సమస్యలు పరిశీలించడం సాధ్యం కాగలదని 'టాస్' విరించినది.

స్పుత్నిక్ సేకరించిన శాస్త్రీయ వివరాలను ఉపగ్రహాల పరిభ్రమణం పరిశీలించే కేంద్రాలకు అందచేయడానికి దానిలో 'మల్టి ఛానెల్ టెలిమిట్రిక్' పరికరాలు అమర్చారు.

స్పుత్నిక్ 20,005 మెగాసైకిల్సులో 150-800 మిల్లీ సెకన్ల కాలం నిరంతరాయంగా టెలిగ్రాఫ్ సంకేతాలు ప్రసారంచేస్తూ ఉంటుంది.

ఆయా పరికరాలు సక్రమంగా పనిచేసేటట్లు చూడడానికి స్పుత్నిక్‌లో పేడి అగుపులో ఉండడానికి సాధనాలు ఉన్నవి.

రసాయన ఇంధనం

పారిస్, మే 15: అంతరిక్షంలో అగుపు అయిన స్పుత్నిక్‌ను రష్యా అంతరిక్షంలోనికి పంపడం ఇక్కడి శాస్త్రజ్ఞులకు విశేషమైన ఆశ్చర్యం కలిగించినది. మూడవ స్పుత్నిక్ బరువు రెండవ స్పుత్నిక్ బరువుకు రెండింతలు. ఇంతబరువు అయిన ఉపగ్రహం పంపడానికి రష్యా శ్రేష్ఠమైన రసాయన ఇంధనం ఉపయోగించి ఉండాలని వారు చెబుతున్నారు.

ఉపగ్రహం విడిచిపెట్టడానికి ఉపయోగించే రాకెట్ బరువు ఉపగ్రహం బరువుకు 1000 రెట్లు ఉండాలని శాస్త్రజ్ఞులు ఒక ఏడాది క్రిందట అందజేశారు. ఇంధనాల ఉత్పత్తిలో సాధించిన అభివృద్ధి మూలంగా దానిని 100 రెట్లకు తగ్గించవచ్చు. కాని ఈ వాడు రష్యా పంపిన ఉపగ్రహం బరువు ఒకటిన్నర టన్నులు. దానిని బట్టి పశ్చిమ దేశాల శాస్త్రజ్ఞులకు ఎవరికీ తెలియనంతటి శ్రేష్ఠమైన రసాయన ఇంధనాన్ని ఉత్పత్తిచేసి ఉండాలని ఇక్కడి వారు భావిస్తున్నారు.

స్పుత్నిక్‌లో ఉన్న పరికరాలు పగిలి నే అది ఉపగ్రహంకాక పెద పరిశోధనాలయ మే అని చెప్పవలసి ఉంటుంది.

తొమ్మిది ప్రదక్షిణాలు

మాస్కో, మే 16: ఈ వేళ తెల్లవారుజామున 8 గంటలకు మూడవ స్పుత్నిక్ తొమ్మిది పర్యాయాలు భూమిచుట్టూ పరిభ్రమించినదని మాస్కో రేడియో ప్రకటించినది.

ఆకాశం నిర్మలంగా ఉన్నప్పుడు ఉత్తరాన 9 నుంచి 86 డిగ్రీల అక్షాంశ రేఖల మధ్యను, దక్షిణాన 58 నుంచి 65 డిగ్రీల అక్షాంశ రేఖల మధ్యను స్పుత్నిక్‌ను చూడవచ్చు.

అమెరికాలో చోదితాస్త్ర పరీక్ష

కేప్ కానావెరాల్ (ఫ్లారిడా), మే 15:

అమెరికా వాయుసైన్యాధికారులు నేడు ఇక్కడి పరీక్షార్థం ఒక చోదితాస్త్రాన్ని ప్రయోగించారు. ఇది 'బుల్ గ్రూజ్' రకం చోదితాస్త్రం. శత్రు దేశాల రాడార్ సంకేతాలకు అడ్డు తగిలి శత్రు దేశాల బాంబర్ విమానాలను వాటి లక్ష్యాలనుంచి మరలించడానికి నిర్మించిన చిన్న రాకెట్.

ఈ వేళ ప్రయోగించిన అయిదు నిక్షేపాలలోగా అది అట్లాంటిక్ సముద్రంపై అదృశ్యమైనది.

రెండో తడవ మంత్రి హెచ్చరిక

ఈ వేసవిలో పునాదులైనా పూర్తి అవుతాయని ఆశ: యంత్రాలకోసం ఉత్తరువులు

హైదరాబాదు, మే 16: తుంగభద్రనదిపై కర్నూలు వద్ద కడుతున్న వంతెన నిర్మాణం తృప్తికరంగా కొనసాగడం లేదని ఇటీవల తాము వెళ్లినప్పుడు గుర్తించామనీ, పని చురుకుగా చేయమని రెండోసారి హెచ్చరించివచ్చామనీ రహదారులశాఖామంత్రి శ్రీ మందుముల నరసింగరావు నిన్న చెప్పారు.

ఈ వేసవిలో పునాదులకు అవసరమైన గోతుల త్రవ్వకమైనా పూర్తి అవుతుందని ఆశిస్తున్నామనీ, ఆపైని పూర్తికావడానికి కావలసిన యంత్రాలు సుదూరమునుంచి తెప్పించవలసిందిగా ఉత్తర్వులు ఇచ్చామనీ కూడా ఆయన తెలిపారు.

కాశీ-కన్యాకుమారి రహదారిలో కృష్ణానదిపై రంగాపురంవద్ద సుమారు 8 లక్షలతో కట్టబోయే వంతెన నిర్మాణ సందర్భంలో మెండ్రు ఆక్షేపణను గురించి కేంద్రప్రభుత్వంతో యింకా ఉత్తర ప్రత్యుత్తరాలు జరుగుతున్నాయనీ, ఈ సెలలోనే కేంద్రప్రభుత్వ సలహాదారు ఈ విషయమై పరిష్కారానికి హైదరాబాదు వస్తున్నారనీ చెప్పారు.

మిట్టపుంట - ఆల్లదుర్గం రహదారిని, మంజీర నదిపై కడుతున్న వంతెనను తనిఖీ చేశారు. జూన్ చివరకు ఈ వంతెన నిర్మాణం పూర్తి చేయవలసిందిగా అధికారులకు చెప్పారు. జారాయణఖేడ్, రాయపల్లి రహదారి పని ప్రారంభం కానున్నదనీ, మెదక్ జిల్లాలో పనకబడిన ప్రాంతాలకు యీ రాష్ట్రపాలక రాకపోకల సౌకర్యం వృద్ధి కాగలదనీ ఆయన అన్నారు.

కవిలిలో భారత సేవక్ సమాజ్ ఆధ్వర్యాన కడుపుకు 60 బాలుర శిబిరాన్నీ, పంగారెడ్డిలోని బాలికాశిబిరాన్నీ మంత్రి చూశారు.

తిల్లడనుండి కొత్తగూడెము వరకు రహస్తా తారుచేస్తారని మంత్రి చెబుతూ చారు. ఖమ్మం, ఇల్లెందుగోడ్డు, ఇల్లెందు మానుకోటరోడ్డు పని ఈయేడు జరుగగలదన్నారు. కొల్లూరునుండి తిరువూరుకు రాకపోకలు హెచ్చుగా ఉన్నందున యీ రోడ్డును కంకరచేస్తారన్నారు. సూర్యాపేటనుంచి ఖమ్మం రహస్తాకూడా తారు చేసారన్నారు.

ఇంజనీరింగ్ సామగ్రి ఎగుమతి

అభివృద్ధి అవుతున్న సూచనలు

న్యూఢిల్లీ, మే 16: 1957లో భారతదేశం నుండి ఇంజనీరింగు పాదుకుల ఎగుమతులు స్వల్పంగా అభివృద్ధి చెందాయి.

మనదేశం వివిధ దేశాలకు సుమారు 120 రకాల ఇంజనీరింగు సామగ్రులను ఎగుమతి చేస్తోంది. డీసెల్ ఇంజన్లు, కుట్టు మిషన్లు, విద్యుత్ పంకాలు, పెంటిప్యూగలు పంపులు వ్యవసాయ పరికరాలు, సూదిమిలుల యంత్రాలు వీటి ఎగుమతి చాలా హెచ్చింది.

డీసెల్ ఇంజన ఎగుమతులు విలువ 1956 లో రు 4.28 లక్షల నుండి 57 లో పదిలక్షల రూపాయలకు పెరిగింది బ్రాహ్మిన్, ఓమన్ పీర్సియా ధాయ్‌లాండ్ మొదలైన దేశాలకు భారతదేశం నుండి యీ ఇంజన్ల ఎగుమతి అయ్యాయి. 1956 లో రు 4.8 లక్షలు విలువైన కుట్టు మిషన్లు ఎగుమతి కాగా 57లో రు 5.6 లక్షలు ఖరీదైన కుట్టు మిషను ఎగుమతి అయ్యాయి 18 దేశాలకు ఈ యంత్రాలను ఎగుమతి చేశారు. ఆస్ట్రేలియా, సీలోన్ కిన్యా ఈ యంత్రాలను విశేషంగా కొన్నాయి. 56 లో రు. 12.8 లక్షలు విలువైన విద్యుదుత్పంకాలు ఎగుమతి కాగా 1957 లో 18 లక్షల రూపాయల పైచిలుకు ఖరీదుచేసే పంకాలు ఎగుమతిఅయ్యాయి. 80 దేశాలకు వీటిని పరఫరాచేశారు. సీలోన్, బర్మా, మలయా, సింగపూరు, కువైట్, ధాయ్‌లాండ్‌లు వీటిని విశేషంగా కొన్నాయి. 56 లో రు. 53 వేలు విలువగల సెంట్రిఫ్యూగలు పంపులు ఎగుమతి కాగా, 57 లో రు. 1.2 లక్షలు ఖరీదుగల పంపులు ఎగుమతిఅయ్యాయి. వ్యవసాయ పరికరాల ఎగుమతుల విలువ 56 లో రు. 8.8 లక్షలనుండి 57 లో రు. 11.2 లక్షలకు పెరిగింది. కత్తుల మొదలైనవాటి ఎగుమతుల విలువ రు. 8.4 లక్షలనుండి రు. 8 లక్షలకు పెరిగింది. సూదిమిలుల యంత్రాల ఎగుమతుల విలువ 56 లో రు. 8.6 లక్షల నుండి 57 లో రు. 14.2 లక్షలకు పెరిగింది. బట్టలమిల్లుల ఎగుమతుల విలువ రు. 1.5 లక్షల రూపాయలనుండి రు. 2.2 లక్షలకు, చియ్యం, పిండిమిల్లుల యంత్రాల ఎగుమతుల విలువ రు. 34 వేలనుండి, రు. 104 లక్షలకు పెరిగింది.

భారతీయ ఇంజనీరింగు పామ్రగిని ఆగ్నేయ ఆసియా దేశాలు విశేషంగా కొంటున్నాయి. 1957 లో భారతదేశంనుండి సుమారు రు 4.86 కోట్ల ఖరీదుగల ఇంజనీరింగు పామ్రగి దిగుమతి కాగా అందులో దాదాపుగా 1.8 కోట్ల పామ్రగిని ఆగ్నేయ ఆసియా దేశాలే కొన్నాయి. ఎగుమతి ఆసియా రు 1.28 కోట్ల విలువగల పామ్రగినీ, ఆఫ్రికా సుమారు 76 లక్షల రూపాయల ఖరీదుగల పామ్రగినీ, ఆస్ట్రేలియా, సుమారు 5 లక్షల రూపాయల పామ్రగిని, న్యూజీలాండు రెండులక్షల రూపాయల పామ్రగిని కొన్నాయి.

కెయిరోకు నాసర్ ప్రయాణం

మాస్కో, మే 16: సంయుక్త అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు శ్రీ కమాల్ అబుల్ నాసర్ నేటిఉదయం మాస్కో నుంచి విమానంలో కైరోకు బయలుదేరి వెళ్లారని సోవియెట్ వార్తా సంస్థ 'టాస్' తెలియజేసినది. శ్రీ నాసర్ సోవియెట్ యూనియన్‌లో 18 రోజులు గడిపారు.

ఉత్తర సెలిబిస్‌పై దాడి

తిరుగుబాటుదార్ల యుద్ధ విమానాల విధ్వంసన

జకార్తా, మే 15: ఇండోనీషియా ప్రభుత్వం బాంబర్ విమానాలు ఉత్తర సెలిబిస్‌లోని తిరుగుబాటుదారుల స్థావరాలపై దాడులు జరిపి, అరు యుద్ధ విమానాలను ధ్వంసం చేసినదని విమాన సైన్యాధికారులు ఈ వేళ ప్రకటించారు.

తిరుగుబాటుదారుల యుద్ధవిమానాలు నేలమీద ఉండగానే వాటిని ధ్వంసం చేయడం జరిగింది.

ఇంతవరకు తూర్పు ఇండోనీషియాలోని సెనికస్థావరాలపైన, రేవులపైన, విదేశాల వాణిజ్య నౌకలపైన దాడులు సాగిస్తున్న తిరుగుబాటుదారుల యుద్ధ విమానాలపై ప్రభుత్వ విమానబలం పెద్ద ఎత్తున దాడిచేయడం ఇదే మొదటి పర్యాయం.

ఉత్తర సెలిబిస్‌లో తిరుగుబాటుదారుల రాజధాని మెనాడో రేవులో ఉన్న రెండు నౌకలనుకూడా ప్రభుత్వ బాంబర్ విమానాలు ధ్వంసం చేసినవి.

ప్రభుత్వ బాంబరు విమానాలు మే 10 వ తేదీ తరువాతి ఆరుదాడులు జరిపినవి. కేంద్ర సెలిబిస్‌లోని పరాగీ రేవులోని నౌకలు, మెనాడో విమానాశ్రయం, తూనా విమానాశ్రయం ఈ దాడులకు గురి అయి దెబ్బతిన్నవి.

ప్రభుత్వ సైన్యాలు భూమార్గాన సముద్రమార్గాన ఉత్తర సెలిబిస్ పై ప్రారంభించనున్న దాడికి ఈ యుద్ధ విమానాల దాడి బాంబు అని తెలుస్తున్నది.

పాక్ విమాన ప్రమాదంలో 21 మంది మరణం

పాలం విమానాశ్రయంలో దుస్సంఘటన

న్యూఢిల్లీ, మే 16: నిన్నరాత్రి ఒక పాకిస్తాన్ విమానం, యిక్కడి పాలం విమానాశ్రయంవద్ద కూలిపోయిన ఫలితంగా కనీసం 21 మందిదాకా మరణించిఉంటారని తెలుస్తున్నది. ఇందులో 38 మంది ప్రయాణీకులు ఉన్నారు.

విమానాశ్రయం నుంచి బయలుదేరిన కొద్ది సెకండ్లలోనే యీ ప్రమాదము సంభవించింది.

ఖచ్చితంగా ఎంతమంది మరణించినదీ తెలియరాలేదు.

ఆస్పత్రికి తీసుకువెళ్లి పోతూవుండగా దారిలో ముగ్గురు మరణించారు.

తీవ్రంగా గాయపడిన 13 మంది ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

పాకిస్తాన్ ఇంటర్నేషనల్ ఎయిర్ లైన్స్ సంస్థకు చెందిన 'కోకోడేర్' అనే ఈ విమానం, రాత్రి 8.20 కి, దాదాపు 50 అడుగుల ఎత్తునుంచి కూలినట్లు తెలుస్తున్నది.

విమానాశ్రయం నుంచి 500 గజాల దూరంలో ఉన్న పొలాల్లో యీ విమానము కూలిందనీ, పేలుడు అడుగుకొన్నవెంటనే యిందులో నుంచి మంటలు రేగాయనీ, యీ సంఘటనను చూచిన వ్యక్తి ఒకరు చెప్పారు.

విమానము దాదాపు నిశ్శేషంగా కాలిపోయింది. అగ్నిమాపక దళాలు అర్ధరాత్రివరకు మంటలను అర్పుతూనే ఉన్నారు.

ఇందులో ఉన్న మొత్తం 88 మందిలో, ఆరుగురు సిబ్బంది, 82 మంది ప్రయాణీకులు. ఈ ప్రయాణీకులలో భారతీయులు, పాకిస్తానీలతోబాటు ఆరుగురు బ్రిటిషువారు, అయిదుగురు అమెరికావారు, ఇద్దరు రష్యావారు, ఒక హాలండ్ దేశీయుడు ఉన్నారు.

లభ్యమైనదాన్నే ఒక పాకిస్తానీ యువకుడు స్వల్పగాయాలతో బయటపడ్డాడు. తాను విమానం వెనుక భాగములో కూర్చొని ఉన్నానని, అత్యవసర సమయాలలో ఉపయోగించే ద్వారం ఒకటి తెరచి వుండటం చూచి, అందులో నుంచి క్రిందికి దూకానని యితడన్నాడు.

ఢిల్లీలోని లండన్ టైమ్స్ విలేకరి శ్రీ రోజర్ టోల్‌మిన్ కూడా తేలికగానే వున్నారు. వీరు పెలవుమీద ఇంటికి వెళ్తున్నారు.

విమాన సిబ్బందితో సహా ఇద్దరుసిబ్బంది సురక్షితంగానే ఉన్నారు.

మరో ముగ్గురు ప్రయాణీకులు - ఒక వృద్ధుడు, వృద్ధస్త్రీ, ఒక పసిపిల్ల వెనుక ద్వారంనుంచి బయటికి వెళ్ళిపోయారు.

ఈ విమానం అసలు నిన్న నే ఇక్కడికి రావలసింది. అయితే యిక్కడి వాతావరణం సరిగా లేనందువల్ల యీ ఉదయం చేరుకున్నది.

రాజకీయబాధితులకు భూములు

ఉద్యోగులతో వెంకట్రావు ప్రభృతుల చర్చలు

హైదరాబాద్, మే 16: పశ్చిమగోదావరిజిల్లా ఏలూరు తాలూకాలోని రాజకీయబాధితులకు భూములు కేటాయించే విషయమై ఆంధ్రప్రదేశ్ రెవన్యూమంత్రి శ్రీ కళా వెంకటరావు, నీటిపారుదల, విద్యుచ్ఛక్తి శాఖమంత్రి శ్రీ కె. వి. పరమేశ్వరరావు, వ్యవసాయశాఖమంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి, రెవిన్యూశాఖ కార్యదర్శి శ్రీ రామ్‌లాల్, పబ్లిక్ వర్క్స్ శాఖ కార్యదర్శి శ్రీ వి. కె. రావు, వ్యవసాయశాఖ ప్రతినిధి శ్రీ విఠల్‌రావు, నీటిపారుదల శాఖ ప్రత్యేక ప్రధాన ఇంజనీర్ శ్రీ యల్. వెంకటకృష్ణ అయ్యరితో చర్చలు జరిపారు.

అటవీ ప్రాంతంనుంచి మూడువేల ఎకరాలను విడుదలచేసి, సేద్యం చేసుకోడానికిగాను, యీ రాజకీయ బాధితులకు యివ్వాలని నిర్ణయించినట్లు తెలుస్తున్నది. ఈ భూములకు నీటిని సరఫరా చేయటానికి తగు ఏర్పాట్లు చేస్తారు.

78 కడప గ్రామాల్లో క్షామపరిస్థితులు

నీటిఎద్దడివల్ల రాష్ట్రంలో పంటలకు నష్టం

హైదరాబాదు, మే 16: కడపజిల్లా 78 గ్రామాలలో క్షామ పరిస్థితులుఏర్పడినట్లు తెలుస్తోంది.

మే 8 వ తేదీతో అంతమైన వారంలో కొలమూన పరిస్థితులుగూర్చి జారీ చేసిన నివేదికనుబట్టి తగినంత నీటిసరఫరా లేనందున నిజామాబాదు తాలూకాలో కొన్నిచోట్ల పైర్లు మాడిపోయినాయి.

శ్రీకాకుళం జిల్లాలో కూడా, విసుగొండ, ఒంగోలు, కొవ్వూరు తాలూకాలలో చిన్నచిన్న వ్యవసాయపు చెరువులలోనూ తగినంత గా నీరులేదు. నెల్లూరుజిల్లా మెట్టతాలూకాలోకూడా నీటిఎద్దడి వుంది. కడపజిల్లాలో కడప, బద్వేలు, జమ్మలమడుగు పులివెందల, రాజంపేట, లక్కిరెడ్డిపల్లి పట్టాలూకాలలో చాలా చెరువులకు తగినంతగా నీటి సరఫరాలేదు. చిత్తూరు జిల్లాలో దాదాపు చెరువులన్నీ ఎండిపోయి, అనంతపురం జిల్లాలో నీటిమట్టం తగ్గిపోతోంది.

కరీంనగరం జిల్లాలో కొడూరెడి తాలూకాలోని అతి పేదిసలవ నీటిమట్టం బాగా తగ్గిపోయింది. నిజామాబాదు తాలూకా, జహీరాబాదు తాలూకాలో నీటిసరఫరా తగినంతగా లేదు.

శ్రీకాకుళంజిల్లా పాలకొండ, కృష్ణాజిల్లా తిరువూరు తాలూకా అనంతపురంజిల్లా చీలవ రిపబ్లిలో త్రాగనీటికి కూడా ఇబ్బందిగావున్నట్లు సమాచారం తెలుపుతోంది.

మంత్రివర్గపు గదిలో ఏయిర్ కండిషన్ ఏర్పాటు

హైదరాబాదు, మే 16: సచివాలయంలోని మంత్రివర్గపు గదిలో ఏయిర్ కండిషన్ ఏర్పాటు చేయాలని ఆంధ్ర మంత్రివర్గం నిశ్చయించింది.

మంత్రుల నివాసాలలో ఒక గదిలో కూడా ఏయిర్ కండిషన్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. దీనే ఇది మంత్రుల ఆరోగ్యంపై ఆధారపడి ఉంటుంది.

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుని పర్యటన

హైదరాబాదు, మే 16: ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ పిడికిలి రంగారెడ్డి ఈ నెల 18, 19, 20 తేదీలలో మచిలీపట్టణం, గుడివాడ, విజయవాడలకు వెడతారు. శ్రీ రంగారెడ్డి, ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి 20 వ తేదీన విజయవాడలో కృష్ణా, గుంటూరు, నెల్లూరు జిల్లాలలోని కాంగ్రెస్ పార్టీ శాసన సభ్యుల సమావేశంలో మాట్లాడుతారు. ఈ జిల్లాలలో పురపాలక సంఘ నియోజకవర్గాల నుండి కాంగ్రెస్ అభ్యర్థన ఎన్నికలలో పోటీచేస్తున్న అభ్యర్థులు కూడా ఈ సభకు వస్తారు.

ఈ నెల 21, 22, 23 తేదీలలో శ్రీ రంగారెడ్డి కర్నూలు జిల్లాలో పర్యటిస్తారు.

మరి రెండు ప్రాంతాలపై పాక్ పోలీసుల కాల్పులు

షిల్లాంగ్, మే 16: కాచార్ జిల్లా పరిధులోని భారత ప్రాంతంపై కత్తులతో దాడులు కాల్పులు జరుపుతున్న పాకిస్తాన్ పోలీసులు ఖాసీ, జైంతియా జిల్లాలోని ప్రాంతాలపై కూడా నేడు కాల్పులు జరిపారు. ఇందుకు పాకిస్తాన్ ప్రభుత్వానికి అభ్యంతరం ప్రభుత్వం అధికారికంగా తెలియజేసింది.

భారత రాయబారితో నృపేన్ సంప్రదింపులు

లండన్, మే 16: మాస్కోలోని భారత రాయబారి శ్రీ వి. కె. యస్. మీనన్‌తోను, జెకోస్లావేకియా రాయబారి శ్రీ వాసారీతోను, సోవియెట్ ప్రధాని శ్రీ కృష్చేవ్ నిన్న విడివిడిగా సంప్రదింపులు జరిపారని మాస్కో రేడియో ప్రకటించింది.

వైసూరు ముఖ్యమంత్రిగా శ్రీ జట్టి ప్రమాణ స్వీకారం

మైసూరు, మే 16: మైసూరు శాసన సభ కాంగ్రెస్ పార్టీ నాయకుడుగా శ్రీ జట్టి ఎన్నికైన శ్రీ వి. వి. జట్టి నేడు మైసూరు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు.

ప్రాన్సులో దేశద్రోహ పక్షాలరద్దు

విస్తృతాధికారాలకోసం ప్రధాని సన్నాహం

పారిస్, మే 16: ఫ్రాన్సులోవున్న బహు దేశద్రోహ వ్యవస్థలను శ్రీ పంజీ ప్రభుత్వం రద్దుచేసింది అంతేగాక, ప్రధానమంత్రి శ్రీ ఫ్లీంలీ, ఆల్జీరియా పరిస్థితుల ఏర్పడిన అశాంతినిస్థితిని ఎదుర్కొనడానికి విస్తృతాధికారాలు కావాలని పార్లమెంటును కోరదలచుకున్నారు.

తాను అధికారంలోకి రావడానికి సిద్ధంగావున్నట్లు జనరల్ డిగాలీ ప్రకటించిన అనంతరం ప్రధానమంత్రి శ్రీ ఫ్లీంలీ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ, ఈ అధికారాలపంగతి తెలియజేశారు.

రాత్రి ఒంటిగంట 15నిమిషాలదాకా కొనసాగిన మంత్రిమండలి సమావేశం జరిగింది. అతిత్వరితంగానే పోలీసులు గెలిచిన పార్లమెంటు భవనం చుట్టూ కీలక స్థానాలను చేపట్టి మోహరించారు. కేవలం పాలకులు మాత్రమే కాకుండా ప్రభుత్వం సైన్యాన్ని నిల్చుతోంది. పార్లమెంటు జరుగుతున్నప్పుడు అల్లర్లు ప్రారంభమైతే అగుపులో పెట్టడానికి, శాంతి భద్రతలను రక్షించడానికి సైన్యాన్ని గాని, పోలీసులనుగాని 50 వేల మంది దాకా ప్రభుత్వం సన్నద్ధంచేసింది.

రాత్రిపూటవచ్చి ఫాసిస్టు ముఠాలు పార్లమెంటు భవనాన్ని ఆక్రమించుకోకుండా చూడ్డానికి కొంతమంది కమ్యూనిస్టులు, పోలీసులు రాత్రి అంతా అంగుళానే జాగరణం చేశారు.

జనరల్ డిగాలీ ప్రకటనతో ఫ్రాన్సులో పరిస్థితి అంతా మారిపోయింది. ఫ్రాన్సులో ప్రతి ఒక్కరు ఈ ప్రకటనతో పరిస్థితి విషమించిందని భావిస్తున్నారు.

శ్రీ రాబర్ట్ లాకాస్టీను ఆల్జీరియా మంత్రిగా జేసే వ్యవహారం పద్దుబాటు అవుతుంది అనుకున్న ఆశలు ఇప్పుడు అడియాసలైపోయినాయి. శ్రీ లాకాస్టీను స్వయంగా "ఆ పరిస్థితి దాటిపోయింది" అని విలేఖరులతో మాట్లాడుతూ అన్నారు.

తెలంగాణా ప్రాంతీయ సంఘం

ఉపాధ్యక్షులుగా మాసుమా బేగం ఎన్నిక

హైదరాబాదు, మే 16: కాంగ్రెసు అభ్యర్థి శ్రీమతి మాసుమా బేగం ఇవాళ ఉదయం తెలంగాణా ప్రాంతీయసంఘానికి ఉపాధ్యక్షులుగా ఎన్నికైనారు.

శ్రీమతి మాసుమా బేగం పేరును ప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ నూకల రామచంద్రారెడ్డి ప్రతిపాదించగా సహకార మంత్రి శ్రీ మెహదీ నవాజ్ జంగ్ బలపర్చారు. శ్రీమతి బేగం ఏకగ్రీవంగా ఉపాధ్యక్షులుగా ఎన్నికైనట్లు అధ్యక్షుడు శ్రీ అచ్యుతరెడ్డి ప్రకటించారు.

తెలంగాణా నియోజకవర్గాలనుండి ఎన్నికైన శాసనసభ్యులందరూ ఈ ప్రాంతీయ సంఘం సభ్యులు.

ప్రాంతీయ సంఘం, ఇతర ఉపసంఘాల కార్యనిర్వహణకు సంబంధించిన నియమనిబంధనలను తయారుచేసేందుకు ప్రాంతీయ సంఘం ఎనిమిది మందిసభ్యులతో ఒక అవసరసంఘాన్ని కూడా ఏర్పాటు చేశారు.

కార్య నిర్వహణ నిబంధనల తయారీ సంఘంలో సభ్యులలో మంత్రులు శ్రీ కె. వి. రంగారెడ్డి, కె. వి. నరసింగరావు, వి. బి. రాజు వున్నారు.

తెలంగాణా ప్రాంతంలో ప్రాథమిక, మాధ్యమిక పాఠశాలలను ప్రారంభించుట గూర్చిన్నీ, ఉపాధ్యాయుల నియమకములగూర్చి పరిశీలించేందుకు ఒక సంఘాన్ని నియమించగోరుతూ శ్రీ డి. హనుమంతరావు ఒక తీర్మానము ప్రతిపాదించవలసి వుండెనుగాని సంఘంలో వుండవలసిన సభ్యులగూర్చి కొంతసేపు జరిగిన తరువాత సమావేశం మర్నాటికి వాయిదా పడింది. కేవలం సమావేశంలో తీర్మానమును ప్రతిపాదిస్తారు.

కెయిరోనుంచి నాసర్ ప్రయాణం

గంటల పంచాంగం

శ్రీవిలంబనామ సం॥వై శాఖ బ॥ చతుర్దశి
1958 సం॥ మే 17 శనివారం
శ॥ చతుర్దశి 22-58 అశ్విని 7-35
వర్జ్యం 18-11 ల 19-57 కు.
బ॥ అమావాస్య మే 18 ఆదివారం
ఆ॥ అమావాస్య 24-30 భరణి 10-8
వర్జ్యం 23-5 ల 24-49 కు.

ఆంధ్రపత్రిక

ఒకరు లేయని యొసరించిన
పరపర త్రుప్రియము తన మనంబున కగు దా
నొ॥లను నని సీయకునికి
పరాయణము పరమధర్మవతముల్ కెల్లన్
(మహాభారతము)

శ్రీవిలంబనామ సం॥వై శాఖ బ॥ చతుర్దశి
శనివారం

భూమి సంస్కరణలు

భూమి సంస్కరణలుగురించి ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం తయారుచేసిన బిల్లును ప్రణాళికా సంఘం ఆమోదించింది. సంవత్సరానికి 5400 రూపాయిలు నికరాదాయం ఇవ్వగల భూవసతికి మించి ఏ ఒక పట్టాదారుకు వుండరాదని ఆంధ్ర మంత్రివర్గం నిర్ణయించింది. ఈ గరిష్ట పరిమితికి ప్రణాళికా సంఘం ఆమోదం తెలిపింది. ఈ ప్రకారం ప్రస్తుతం తెలంగాణా ప్రాంతంలో అమలులో వున్న హైద్రాబాదు భూమి సంస్కరణల శాసనాన్ని సవరించి, ఆంధ్ర ప్రదేశ్ అంతటా ఒకే విధమైన భూమి సంస్కరణలను అమలు చేయదలచినట్లు ముఖ్యమంత్రి శ్రీసంజీవరెడ్డి వెల్లడించారు. వ్యవసాయాదాయానికి గరిష్ట ఆదాయాన్ని నిర్ణయించక తప్పదు అని అంగీకరిస్తే ఆ గరిష్టపరిమితి ఒక రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో సేగాక, దేశంలోని అన్ని రాష్ట్రాల్లోనూ అదే పరిమితిని అమలు చేయవలసి వుంటుంది. ప్రణాళికా సంఘంగాని, కేంద్ర ప్రభుత్వం గాని, భూమి సంస్కరణల శాసనాలను తయారు చేసి అమలుజరుపుతున్న రాష్ట్ర ప్రభుత్వాలు గాని ఈ విషయాన్ని శ్రద్ధగా గమనించినట్లు లేదు. ఏ రాష్ట్రాని కా రాష్ట్రం వ్యవసాయాదాయానికి గరిష్ట పరిమితిని స్వతంత్రంగా నిర్ణయించడం జరుగుతున్నది.

వ్యవసాయాదాయానికి గరిష్టాదాయాన్ని నిర్ణయించడమే సమంజసంగాదు. నిలకడలేని ఆదాయానికి, స్థిరంగా వుండని ఆదాయానికి పరిమితిని నిర్ణయించడం ఎలా సమంజసమో ప్రణాళికా సంఘముగాని, శాసన కర్తలుగాని నిరూపించలేదు. భూవసతికి గరిష్ట పరిమితిని నిర్ణయించడం ప్రాథమిక హక్కులను భగ్నంచేయడమే అవుతుంది. వ్యక్తుల ఆర్జనశక్తిని అదుపుచేయడమేగాక, ఆర్జనకు ముఖ్యమైన సంపత్తికి పరిమితిని నిర్ణయించడం ధర్మశాస్త్రసమ్మతంగాదు. గరిష్టాదాయాన్ని నిర్ణయించి, ఆ ఆదాయాన్నివ్వగల భూవసతి విస్తీర్ణం నిర్ణయించిన తరువాత, ఆ భూమినుంచి అంత ఆదాయము లభించని పరిస్థితులు ఏర్పడినప్పుడు పట్టాదారులకు ప్రభుత్వం పరిహారం చెల్లించేందుకు ఏర్పాట్లు లేవు. ఈనాడు ప్రభుత్వం నిర్ణయించిన గరిష్ట పరిమితికి మించివున్న భూమిని, ప్రభుత్వం నిర్ణయించే సరియైన ప్రకారం పరిహారం తీసుకొని స్వాధీనం చేసుకోవలసి వస్తుంది. కొంతకాలమైన తరువాత గరిష్టాదాయానికి సమీపంగా ఉండి భూమిని సంపాదించి దల్చినవాడు తనకు వదులుకున్న భూమికే ఎక్కువధర చెల్లించవలసి వుంటుంది.

భూమి సంస్కరణలంటే కమతాలకు కనిష్ట, గరిష్ట పరిమితులను నిర్ణయించడంగాదు. భూములు లేనివారికి భూములివ్వడం సంస్కరణకాదు. వ్యవసాయంలో వున్న వివిధ సమస్యలను పరిశీలించి అధికాహారోత్పత్తికి దోహదం చేయగల పరిష్కార విధానాలను రూపొందించాలి. అదే భూసంస్కరణల పరమార్థము, లక్ష్యము. ప్రణాళికాసంఘంగాని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలుగాని భూమిసంస్కరణల వ్యవహారాన్ని సరియైన దృక్పథంతో పరిశీలించలేదు.

గైర్ హాజరీ పట్టాదారుల విషయంలో కొన్ని సడుపాయాలుకల్గిస్తామని ముఖ్యమంత్రి శ్రీ సంజీవ రెడ్డి ప్రకటించారు. జూన్‌లో ప్రజాభిప్రాయ సేకరణ నిమిత్తం బిల్లును ప్రచురిస్తామని ముఖ్యమంత్రి వెల్లడించారు. ప్రజాభిప్రాయాన్ని పాటించి ఈ బిల్లును మంత్రివర్గం ఎంతవరకు సవరిస్తుందో చూడవలసి వున్నది.

ఫ్రాన్సులో అధికారంలోకి రావడానికి డిగాలీ సిద్ధం

అల్జీరియాలో జనరల్ సలాన్‌కు సర్వాధికారాలు

పారిస్, మే 15: ఫ్రాన్సుకు తన అవసరంవుంటే, అధికారంలోకి రావడానికి తనకు ఎట్టి అభ్యంతరమూ లేదని జనరల్ డిగాలీ నేడు ఒక ప్రకటన చేశారు.

ఇప్పుడు దేశం లోనవుతున్న తిప్పలన్నింటికి కారణం దేశంలో ప్రస్తుతం అమలులో వున్న పద్ధతేనని ఆయన విశదం చేశారు.

అల్జీరియాలో అధికారాన్ని కైవశం చేసుకున్న ఫ్రెంచి సైన్యం మూడు రోజులనుంచి, జనరల్ డిగాలీని అధికారంలోకి రావలసిందిగా కోరుతోంది. ఈ మూడురోజుల పాటుగా సాగిన బలవంతాన్ని పురస్కరించుకొని ఆయన నేడు ఈ ప్రకటన చేశారు. "ఫ్రెంచి రిపబ్లిక్ అధికారాలను స్వీకరించడానికి నేనుసిద్ధంగావున్నాను" అన్నారు.

జపాన్‌లో రాష్ట్రపతి పర్యటన

సెప్టెంబరు 26 నుండి ప్రారంభం

టోక్యో, మే 15: సెప్టెంబరు 26వ తేదీ నుండి అక్టోబరు 4వ తేదీవరకూ భారతదేశ రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ జపాన్‌లో పర్యటిస్తారని నేడు ఇక్కడ ప్రకటించారు.

ఈ సంవత్సరం జపాన్ రావలసిందని జపాన్ ప్రభుత్వం పంపిన ఆహ్వానాన్ని శ్రీ రాజేంద్రప్రసాద్ అంగీకరించారని ఢిల్లీలోని జపాన్ రాయబార కార్యాలయం ధృవపరచింది.

నాసర్ నాయకత్వంక్రింద అరబ్ ప్రజల ఐకమత్యసాధన

సహాయం చేయడానికి కృష్చేవ్ వాగ్దానం

మాస్కో, మే 15: "మీ నాయకత్వంక్రింద అరబ్ ప్రజలు ఏకం కావాలని కోరుతున్నాము. ఈ లక్ష్యం సాధించడంలో మీకు అవసరమైన సహాయం అంతా చేయడానికి మేము సంసిద్ధంగా ఉన్నాం"మని నేటిరాత్రి క్రెమ్లిన్‌లో జరిగిన విందులో సోవియెట్ ప్రధాని శ్రీ నికితా కృష్చేవ్ సంయుక్త అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు శ్రీ నాసర్‌తో చెప్పారు.

శ్రీ కృష్చేవ్ ఇంకా ఇలా అన్నారు: "స్నేహభావంతో నిష్పాక్షపాతంగా మీకు కావలసిన సహాయం చేయడానికి మాకు శక్తి ఉన్నది. ఈజిప్టు వ్యవహారాల్లోను, అరబ్ వ్యవహారాల్లోను మాకు విశేషమైన ఆసక్తి ఉన్నది. సామ్రాజ్యవాద దేశాలసైనికులు తిరిగి ఎన్నటికీ ఈజిప్టులో అడుగుపెట్టరాదని కోరుతున్నాము.

"మీ దేశం బలిష్ఠం కావాలని కోరుతున్నాము. ఈజిప్టుబలం సంతరించుకొంటే సామ్రాజ్యవాద దేశాలనుంచి ఆత్మరక్షణ చేసుకొనగలదు.

"మేము కేవలం మీ స్నేహం మాత్రమే కాంక్షిస్తున్నాము."

ఈ ఉభయ దేశాలమధ్య సంబంధాలు గురించి శ్రీ నాసర్ మాట్లాడారు. శ్రీ కృష్చేవ్ అరబ్ ప్రజల విషయంలో జరిపిన్న భావాలకు, ఈజిప్టు స్వాతంత్ర్య పోరాటంలో అందజేసిన సహాయానికి శ్రీ నాసర్ కృతజ్ఞత తెలియపరిచారు. "మీకు మాపట్ల నిజమైన స్నేహభావం ఉన్నదని మాకు తెలుసు" అనికూడా ఆయన చెప్పారు.

అంతకుముందు శ్రీ నాసర్ దైర్యాన్ని, అరబ్ వ్యవహారాలో ఆయన నిర్వహించిన పాత్రను శ్రీ కృష్చేవ్ కొనియాడారు.

శ్రీ నాసర్ రేపుఉదయం మాస్కో నుంచి కియెవ్‌కు బయలుదేరి వెళ్ళారు.

సోవియెట్ నాయకులకు నాసర్ ఆహ్వానం

సోవియెట్ యూనియన్ అధ్యక్షుడు మార్షల్ క్లిమెంటీ వోరోషిలోవ్‌ను, ప్రధాని శ్రీ కృష్చేవ్‌ను, తిరిగి సోవియెట్ అగ్రనాయకులను సంయుక్త అరబ్ రిపబ్లిక్ దర్శించమని శ్రీ నాసర్ ఆహ్వానించారు.

ఛోటీయు పర్వత శిఖరారోహణ యత్నం

కాట్మాండు, మే 15: కైలాస పర్వతానికి వాయవ్యంగా ఉన్న ఛోటీయు పర్వత శిఖరం అధిరోహించడానికి ప్రయత్నిస్తున్న భారతీయ బృందం ఈ వారం మొదట్లో 25,000 అడుగుల ఎత్తు చేరుకొన్నారని ఇక్కడికి చేరిన వార్తల వల్ల తెలుస్తున్నది. ఛోటీయు ఎత్తు 26,867 అడుగులు.

ఆ ఎత్తున ఒకరోజుకన్న ఉండలేక శిబిరం నెలకొల్పకుండానే వారు కిందికి దిగవలసి వచ్చినది. వాతావరణ పరిస్థితి ప్రతికూలంగా ఉండడం మూలంగా వారు శిబిరం నెలకొల్పలేక పోయారు.

కిందికి దిగివచ్చిన తరువాత శిఖరం అధిరోహించే ప్రయత్నంలో మరొకటి కూడ పంపడానికి వారు సన్నాహాలు ప్రారంభించారు.

ఖాన్ సాహెబ్ హత్యపై దర్యాప్తు

ఖయూంఖాన్ అనుచరుని విచారణ

లాహోర్, మే 15: ఖాన్‌సాహెబ్ హత్యపై దర్యాప్తు జరుపుతున్న ప్రత్యేక ఉద్యోగి మాలిక్ హబీబుల్లా నేడు ముస్లింలీగు అధ్యక్షుడు ఖయూంఖాన్ అనుచరుడైన మీర్జా మంసూర్ బేగ్‌ను పరీక్షించారు. ఖాన్ హత్యనుగురించి, 1954 లోను, 1958 ఏప్రిల్‌లోను అల్లాదూ మధ్యగీతో ఖయూంఖాన్ జరిపిన రెండు సమావేశాలనుగురించి ఆయన ప్రశ్నలు వేసినట్లు మేజర్ తెలిపారు. ఈ రెండుసమావేశాలలోను మేజర్ కూడా పాల్గొన్నాడు.

ఈయనను ఒక గంట సలహై నిమిషాల పాటు పరీక్షించారు.

బీరూట్‌లో బాంబు ప్రమాదం

బీరూట్, మే 15: బీరూట్‌లో ఒక కాఫీహోటల్లో బాంబు ప్రమాదం ఘటిల్లి, 9 మంది దనిలో యారు. ఆ బాంబును ఎవరో ఆ హోటల్లోకి విసిరారు.

వాషింగ్టన్‌కు నిక్సన్ పునరాగమనం

వాషింగ్టన్, మే 15: అమెరికా ఉపాధ్యక్షుడు శ్రీ రిచర్డ్ నిక్సన్ దక్షిణ అమెరికాలో పర్యటించి నేను ఇక్కడికి తిరిగివచ్చారు. దక్షిణ అమెరికా దేశాల్లో శ్రీ నిక్సన్‌కు వ్యతిరేకంగా ప్రదర్శనాలు జరిగినవి.

ఈ వేళ వాషింగ్టన్ విమానాశ్రయంలో ఆయనకు ఘనమైన స్వాగతం లభించినది. అమెరికా అధ్యక్షుడు శ్రీ ఐసెన్ హోవర్, మంత్రులు, విదేశాల రాయబారులు, కాంగ్రెసు ఉభయసభల సభ్యులు, నిక్సన్ దంపతులకు స్వాగతమిచ్చారు.

సవూదీ రాజు అధికారాలు తగ్గింపు

రియాద్, మే 15: సవూదీ రాజు అధికారాలను తగ్గిస్తూ రాజభవనం నుండి నేడు ప్రకటన వెలువడింది. ఇప్పుడు మంత్రివర్గ అధికారాలు అధికమయ్యాయి. గత రెండు రోజులుగా మంత్రివర్గం సమావేశమై, రాజు అధికారాలను చర్చించాలని నిశ్చయించింది. దేశవిధాన నిర్ణయానికి మంత్రి వర్గమే బాధ్యత వహిస్తుంది. ప్రధాని ఫైజల్ రాజు సలహాపై వ్యవహరించారనీ, కాని ఈ ప్రకటనను రాజు ఆమోదించకపోయినా, ఇది 30 రోజుల అనంతరం అమలులోనికి వస్తుందని ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

ఇకముందు మనూఅయ్యే పన్నులన్నీ ప్రభుత్వ ఖజానాకు చేరతాయి. బడ్జెట్‌ను రూపొందించే బాధ్యతను పూర్తిగా మంత్రివర్గం తీసుకుంటుంది. దేశంలో ఎవ్వరికీ పన్నుల మినహాయింపు లేదు. మంత్రివర్గ ఆమోదంలేనిదే ఋణాలుగాని విరాళాలుగాని ఇవ్వడం లేదు. రాష్ట్రాల పరిపాలన మంత్రివర్గ ఆమోదంప్రకారం సాగుతుంది.

కాశ్మీర్ తగాదా

పాక్‌లో మాజీ ప్రధానులతో సలహా సంఘం

కరాచి, మే 15: కాశ్మీర్ సమస్య విషయంలో తగు విధానం రూపొందించడంలో తనకు సలహాయిచ్చి తోడ్పడడానికి పాకిస్తాన్ ప్రధాని మలిక్ ఫిరోజ్ ఖాన్ నూన్ త్వరలోనే ముగురు మాజీ ప్రధాన మంత్రులతో ఒక సంఘం ఏర్పాటుచేస్తారని తెలుస్తున్నది.

ఈ సలహా సంఘంలో చౌదరి మహమ్మద్ అలీ, శ్రీ ఐ. ఐ. చుంద్రిగర్, శ్రీ హెచ్. ఎస్. సుహ్రావర్దీ సభ్యులుగా ఉంటారు.

నేపాల్‌లో కొత్త ప్రభుత్వం

కాట్మాండు, మే 15: నేపాలీ కాంగ్రెస్ నాయకుడు జనరల్ సుబ్బా పంషేర్ అధ్యక్షుడుగా ఆరుగురు సభ్యులతో నేపాల్ రాజు ఒక ప్రభుత్వాన్ని నియమించారు. ఈ ప్రభుత్వంలో ప్రధానమంత్రి అంటూలేదు.

నేపాల్ రాజు సర్వాధికారాలను ఈ ప్రభుత్వం పరంచేశారు.

స్టాంపుడ్యూటీ తగ్గించాలి

హైద్రాబాదు, మే 16: స్టాంపు డ్యూటీ తగ్గించాలనీ, కనీసం పురపాలక సంఘాల లావాదేవీల వరకైనా, యీతగ్గింపుకు సంబంధించిన నిబంధనలను సవరించాలని కోరుతూ, నీకిందరాబాదు పురపాలక సంఘం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి విజ్ఞప్తిచేసింది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, స్టాంపు డ్యూటీ చట్టాన్ని క్రమబద్ధం చేయటం మూలంగా, ప్రతి అరికీ, రెండణాల నుంచి రూపాయి పైచిలుకు వరకు, వివిధ లావాదేవీలపైన యీసుంకం పెరిగింది. చిన్న చిన్న మరమ్మత్తు పనులకు సంబంధించిన అర్జీలు అయిదప్పటికీ యింత స్టాంపు డ్యూటీ తప్పదు.

ఇండొనీషియాలో అమెరికా జోక్యం

ప్రతిఘటనకు తగిన సహాయం చేస్తామని చైనా హెచ్చరిక

పెకింగ్, మే 15: అమెరికా జోక్యాన్ని ప్రతిఘటించేందుకు ఇండొనీషియాకు మరింత సహాయం చేయడానికి సిద్ధంగా ఉన్నామని అమెరికాను చైనా ప్రభుత్వం హెచ్చరించింది.

ఈ ప్రతిఘటన నిమిత్తం ఇప్పుడు తామిస్తున్న ఆర్థికసహాయానికి తోడుగా మరికొంత సహాయం చేస్తామని ఈ ప్రకటనలో చైనా స్పష్టం చేసింది.

ఇండొనీషియాలోని తిరుగుబాటు దార్లకు ఆయుధాలను, విమానాలను, పెట్రోలును సరఫరా చేయడానికి తూర్పు ఇండోనీషియాపై బాంబులు వేయడానికి తైవాన్‌ను స్థావరంగా అమెరికా ఉపయోగించుకొంటోందని కూడా ఈ ప్రకటనలో పేర్కొన్నారు. ఇది ఇలా కొనసాగితే అత్యంత ప్రమాద పరిస్థితి ఏర్పడి తీరుతుందనీ, సామ్రాజ్యవాదుల తోక్యంనుండి స్వాతంత్ర్యే, సార్వభౌమాధికారాలను కాపాడుకొనేందుకు ఇండోనీషియా ప్రభుత్వము, ప్రజలు సాగించే పోరాటాన్ని చైనా ప్రభుత్వము, ప్రజలు పూర్తిగా సమర్థిస్తున్నారని తెలిపారు.

సూలు కపాలను, బియ్యాన్నీ ఋణంపై ఇండోనీషియాకు చైనా ఇచ్చిన వరలోనే సరఫరా చేసిందనీ, ఇండోనీషియా ప్రభుత్వంతోరే అదనపు సహాయాన్ని సాధ్యమైనంతవరకూ చేయడానికి చైనా సిద్ధంగా ఉన్నదనీ పేర్కొన్నారు. ఇండోనీషియాలో తోక్యాన్ని అమెరికా విరమించక పోతే, ఈ దురాక్రమణకు తగిన ఫలితాన్ని అమెరికా అనుభవిస్తుందన్నారు.

ఇండోనీషియాలోని తిరుగుబాటుపై చైనా ఘాటయిన ప్రకటన చేసిందని ఇక్కడి పరిశీలకులు భావిస్తున్నారు. విమానాలు, నౌకలు కావాలని రష్యాను శ్రీ సుకర్నో కోరారనీ, రష్యా పంపేవాటికి తోడుగా చైనా కూడా మరికొన్నింటిని పంపవచ్చునని అనుకొంటున్నారు.

ఐతే సహాయం ఏ రూపంలో జరిగేది చైనా తెలియజేయలేదు. కానీ అరియాను పంపినట్లుగాను, యూజీ పెబ్రిటన్ దాడి సందర్భంలో ఈజిప్టుకు సూచించినట్లుగాను ఇండోనీషియాకు స్వచ్ఛంద సేవకులను చైనా పంపవచ్చునని భావిస్తున్నారు.

ఇండోనీషియాపై దాడి జరిపేందుకు మనిలా, సింగపూర్‌లను ప్రధాన స్థావరాలుగా అమెరికా ఉపయోగించుకొంటోందని మార్చిలో మనిలా కూటమి సమావేశం జరిగిన సందర్భంలో చైనా ప్రకటించింది.

కమ్యూనిస్టు దేశాలతో భారత వ్యాపారం

రష్యాకు వాణిజ్యశాఖ ఉపమంత్రి ప్రయాణం

(ఆంధ్రపత్రిక విలేఖరి)

న్యూఢిల్లీ, మే 15:

భారత వ్యాపారాన్ని, ముఖ్యంగా తేయాకు, పీచు, జనపనార వస్తువుల ఎగుమతి విషయంలో, యిప్పుడున్న నిర్బంధాలను సడలించడంతోపాటు, కేంద్ర వాణిజ్యశాఖ ఉపమంత్రి శ్రీ పరీక్ దండ్రా, త్వరలో రష్యాకు, తూర్పు ఐరోపా దేశాలకు బయలుదేరి వెళ్ళారు. ఇటీవల కమ్యూనిస్టుదేశాలతో భారత వ్యాపారం బాగా వృద్ధిచెందుతున్నది. దీనికి కారణం, యీ దేశాల నుంచి దిగుమతి అయ్యే సరకులకు భారతదేశం, రూపాయిల్లోనే చెల్లిస్తున్నది. కొన్ని సందర్భాలలో ఆయా వ్యాపారులకు జమకడుతున్నది. ఆ యా దేశాలు, తిరిగి భారతదేశం నుంచి సరుకులు కొనటానికి యీ ద్రవ్యాన్ని వినియోగిస్తున్నాయి. కమ్యూనిస్టు చైనాకు గూడా భారతదేశంలో అలాంటి ఖాతాలను ఏర్పాటుచేయడంతోపాటు రాయబారాలు నడుస్తున్నాయి.

మహిళా కార్యకర్తల శిబిరం

ప్రదేశ్ కాంగ్రెస్ కార్యదర్శి ప్రకటన

హైదరాబాదు, మే 16: అఖిల భారత కాంగ్రెస్ మహిళా సలహా సంఘం నిర్యాణసారం జిల్లా కాంగ్రెస్ సంఘాలు, మండల కాంగ్రెస్ సంఘాలలోని మహిళా కార్యకర్తల నిమిత్తం శిక్షణశిబిరం నిర్వహించదలచినట్లు ప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ నూకల రామచంద్రారెడ్డి ఒక ప్రకటన చేశారు.

"కాంగ్రెసు కార్యకర్తలలో ఉత్సాహ లోపంలేదు. దానిని వారు సక్రమంగా వినియోగించి సంపూర్ణ ఫలితాన్ని పొందగలిగేందుకు శిక్షణ అవసరం అని అనుభవంలో తేలింది. అందునిమిత్తమే హైదరాబాదులో జూన్ 22 నుండి పదిరోజులపాటు జిల్లా కాంగ్రెసు, మండలకాంగ్రెసు సంఘాల మహిళా విభాగం సంచాలకులకు శిక్షణశిబిరం నిర్వహించదలచాం" అని శ్రీ రామచంద్రారెడ్డి ప్రకటనలో తెలియజేశారు.

జిల్లా కాంగ్రెస్ మహిళావిభాగం సంచాలకులు ఉండేటట్లుగా ప్రతిజిల్లా కాంగ్రెసు సంఘం రెండు రోజుల కార్యక్రమాలను శిక్షణకు పంపవలసివుంటుంది. ఈ శిబిరం ప్రదేశ్ కాంగ్రెసు, మహిళా విభాగం సమావేశకర్త శ్రీమతి కమలా సంజీవరావు, పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి వేదకుమారి, శాసనసభా సభ్యురాలు శ్రీమతి లక్ష్మీకాంతమ్మ సభ్యత్వీయజమాన్యంక్రింద జరుగుతుంది.

ఈ సెలాఖరులో శిక్షణకు పంపే మహిళా కార్యకర్తల పేర్లను పంపవలసిందిగా కార్యదర్శి జిల్లాకాంగ్రెసు సంఘాలను కోరారు.

సిరియా-లెబనాన్ సరిహద్దుల్లో ఘర్షణ

విస్తృతాధికారాలకోసం ప్రధాని సోల్ తాపత్రయం

బీరూట్, మే 15: లెబనాన్‌లో ప్రవేశించి, ఈ సరిహద్దుల్లోని పోలీసు స్థావరాలను, కొంత భూమిని ఆక్రమించుకున్న సిరియన్‌లపై లెబనాన్ సైన్యం విమానాల సహాయంతో ఎదురుదాడిని ప్రారంభించేసింది.

ఈ పోరాటంలో లెబనాన్ కొంతమేరను ఆక్రమించుకున్నట్లు, హెల్పా అనే పట్టణానికి ఉత్తరంగా ఇంకా ఘోర పోరాటం నడుస్తున్నట్లు తెలుస్తోంది.

లెబనాన్‌లో బహుచోట్ల బాంబు పేలుడు సంఘటనలు కొనసాగుతున్నాయి. సిరియా సైన్యంలో ఇప్పుడు పనిచేస్తున్న, పూర్వం పనిచేసిన కొంతమంది మనుష్యులు లెబనాన్‌లో ప్రవేశించి విధ్వంసకార్యాలు సాగిస్తున్నట్లు ప్రభుత్వం అనుమానిస్తోంది.

ఇక లెపు లెబనాన్ పార్లమెంటు సమావేశం అయినప్పుడు ప్రధానమంత్రి శ్రీ సామి ఎస్‌సోల్, తనకు విస్తృతాధికారాలు కావాలని కూడా అనుకుంటున్నారు. బీరూట్‌లో సాయంత్రం మొదలు తెల్లవారే దాకా కర్ఫ్యూ విధించి ప్రభుత్వం పనిచేస్తోంది. ప్రభుత్వాన్ని రాజీనామా ఇవ్వవలసిందని ప్రతిపక్షులు పట్టుబడుతున్నారు. ఇరాక్ పెట్రోలు కంపెనీ నూనె గొట్టాలను ప్రభుత్వం బాగుచేయించింది.

విమానాశ్రయం విప్లవకారుల వశం

ఉత్తర లెబనాన్‌లో పరిస్థితి

బీరూట్, మే 15: సిరియన్ సరిహద్దుల వద్దనున్న అలాయత్ విమానాశ్రయాన్ని సిరియానుంచివచ్చిన విప్లవకారులు పట్టుకున్నట్లు ఉత్తర లెబనాన్‌నుంచివచ్చిన వార్తల వల్ల తెలుస్తోంది. అలాయత్ ఉత్తరలెబనాన్‌లో ట్రిపోలీకి ఉత్తరంగా వుంది.

అయితే లెబనాన్ అధికారులు ఈ వార్తలను ఇంకా ధృవపరచడం లేదు.

ట్రిపోలీ ప్రాంతంలో పరిస్థితులు శాంతిగావున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. బాల్ జెక్ అనేచోట విప్లవకారులు ప్రభుత్వ భవనమైన దాడి చెయ్యడానికి ప్రయత్నించారు. గాని, ప్రభుత్వం సైన్యాలు వారిని పారద్రోలాయి.

లెబనాన్‌లో ప్రభుత్వం సిరియన్‌లను ఆగ్రహం చేసన్నందుకు, సంయుక్త అరబ్ రిపబ్లిక్ కౌన్సిల్ సుశోధించి వందుకు, తమ రాయబారి కార్యాలయోద్యోగిని పోలీసులు అవమానపరచినందుకు, సంయుక్త అరబ్ రిపబ్లిక్, లెబనాన్‌ను అధిక్షేపించింది. ఈ పనులన్నీ అంతర్జాతీయ వ్యాయమూ తాలకు విరుద్ధంగావున్నట్లు సంయుక్త అరబ్ రిపబ్లిక్ రాయబారి లెబనాన్ ప్రభుత్వానికి తెలియజేశారు.

"లెబనాన్‌లో తిగాదా విషయమై ఇంతవరకు ఎవ్వరూ సమితి కార్యదర్శిని కలుసుకుని మాట్లాడలేదు. అదలు అక్కడ సంఘటనలను సమితి దృష్టికి గూడా ఇంతవరకూ ఎవ్వరూ తీసుకరాలేదు." అని సమితి కార్యదర్శి శ్రీ హామర్ షెల్డ్ నేడు తెలియజేశారు.

అమెరికా విదేశ సహాయం

360 కోట్ల 30 లక్షల డాలర్లు మంజూరు

వాషింగన్, మే 15: అమెరికా ప్రజాప్రతినిధులసభ జూలై మొదటి తేదీ నుంచి ప్రారంభమయ్యే ఆర్థిక సంవత్సరానికి 360 కోట్ల 30 లక్షల డాలర్లను విదేశీ సహాయంకోసంకుంజూరుచేసింది.

అధ్యక్షుడు శ్రీ ఐసెన్ హోవర్ కోరిన మొత్తంకంటె ఇది 88 కోట్ల 90 లక్షలు తక్కువ.

డిగాలీ సిద్ధంకాగానే, కమ్యూనిస్టులు ఇది దేశంలో పెద్దకుట్ర సాగుతోందని, శ్రీ డిగాలీ స్వయం నియంతృత్వింకోసం ప్రయత్నం మొదలుపెట్టారు గనుక, ప్రజలు వీధుల్లో ప్రదర్శనలు చేసి, కార్మికులుసమ్మెలుచేసి తమఅసమ్మతిని ప్రకటించాలని కమ్యూనిస్టులు కరపత్రాలు వేసి పంచి పెడుతున్నారు.

పార్లమెంటును వెంటనే సమావేశపరిచి, జనరల్ డిగాలీ ప్రకటనను కూర్చి చర్చించాలనిగూడా వీరు కోరారు.

తిరుగుబాటుదారను సంతృప్తిపరచడానికి శ్రీ ఫ్లీంలీ ప్రభుత్వాన్ని విస్తరించడంకోసం సాగిస్తున్న ప్రయత్నాలకు కొంత ఆటంకం కల్గినట్లుతో వున్నది. ఫ్రెంచి మితవాదులు (రిపబ్లికన్లు) ప్రభుత్వంలో చేరం అంటున్నారు. శ్రీ రాబర్ట్ లోకాన్సేను అల్జీరియామంత్రిగా నియమించడానికి శ్రీ ఫ్లీంలీ నిరాకరించడమే వీరి నిరాకరణకు కారణం అని తెలుస్తోంది.

జనరల్ డిగాలీ ప్రకటన వెలువడిన వెంటనే ప్రధాన మంత్రి శ్రీ ఫ్లీంలీ తన మంత్రివర్గాన్ని సమావేశపరచి చర్చలు సాగించారు. జనరల్ డిగాలీ రెండుసంవత్సరాలుగా మౌనంవహించివుండి, నేడు ఈ ప్రకటనతో దాన్ని చాలించారు. ఫ్రాన్సులోవున్న పార్టీ పక్షాలను విరసించి, దీనివలన దేశం నాశనమైపోతోందని ఆయన తన ప్రకటనలో అన్నారు.

అల్జీరియాలో నివాసం ఏర్పాటుచేసుకున్న ఫ్రెంచివారికి జనరల్ డిగాలీ ప్రకటన మహాఆనందాన్ని కలిగిస్తోంది. శ్రీ డిగాలీ అధికారంలోకి రావాలనే వారు కోరుకున్నారు. అల్జీరియా ప్రజారక్షణసంఘానికిగూడా జనరల్ డిగాలీ ప్రకటన నచ్చింది. "ఇక ఇప్పుడు మేము చేయవలసింది ఏమీలేదు చేశాము" అని ఈ సంఘంలో పైన ప్రతినిధి ఒకరు అన్నారు.

నేపాల్ తగాదా

పాక్‌లో మాజీ ప్రధానులతో సలహా సంఘం

కరాచి, మే 15: కాశ్మీర్ సమస్య విషయంలో తగు విధానం రూపొందించడంలో తనకు సలహాయిచ్చి తోడ్పడడానికి పాకిస్తాన్ ప్రధాని మలిక్ ఫిరోజ్ ఖాన్ నూన్ త్వరలోనే ముగురు మాజీ ప్రధాన మంత్రులతో ఒక సంఘం ఏర్పాటుచేస్తారని తెలుస్తున్నది.

ఈ సలహా సంఘంలో చౌదరి మహమ్మద్ అలీ, శ్రీ ఐ. ఐ. చుంద్రిగర్, శ్రీ హెచ్. ఎస్. సుహ్రావర్దీ సభ్యులుగా ఉంటారు.

నగర రైల్వేస్టేషనులు

రైల్వేల ఉపమంత్రి శ్రీ రామస్వామి సూచన

మదరాసు, మే 16: పెద్ద నగరాల్లో విడివిడిగా వుంటున్న స్టేషనులను భూగర్భ రైలుమార్గం ద్వారా కలిపి ప్రయాణీకులకు సౌకర్యం కలుగచేయాలని రైల్వేల ఉపమంత్రి శ్రీ ఎస్. వి. రామస్వామి భావిస్తున్నారు.

ఇవాళ ఉదయం దక్షిణ రైల్వే ప్రధాన కార్యాలయంవద్ద జరిగిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో ఉపమంత్రి ఈ సూచన చేశారు. దక్షిణ రైల్వే జనరల్ మేనేజరు శ్రీ ఎ. సి. ముఖర్జీ, చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు శ్రీ ఎస్. కె. ముఖర్జ, చీఫ్ ఆపరేటింగు సూపరింటెండెంటు శ్రీ పి. హెచ్. కిర్మ సీనియర్ డిప్యూటీ జనరలు మేనేజరు శ్రీ డి. బి. పటేలు, చీఫ్ ఇంజనీరు శ్రీ కొహిలీ హాజరుగా వున్నారు.

"ఈ విధంగా మదరాసులో సెంట్రల్ స్టేషన్‌నూ ఎగ్మూరు స్టేషన్‌ను కలపవచ్చును. అల్లాగే బొంబాయిలో దాదరు - విక్టోరియా టర్మినస్ స్టేషనులను, కలకత్తాలో హౌరా-సీల్దా స్టేషనులను భూగర్భ రైలుమార్గం ద్వారా కలుపవచ్చును. అమెరికాలో అనేచోట్ల ఈ ఏర్పాటువుంది. 13 మైళ్ల పొడవు భూగర్భ రైలుమార్గం ద్వారా జపాన్ రెండుదీవులకు కలిపారు. ఈ పరిస్థితులలో ఇది అసాధ్యమైన పని కాదు." అని శ్రీ రామస్వామి చెప్పారు.

ప్రయాణీకుల రద్దీతగ్గి ప్రస్తావిస్తూ సరుకు రవాణాకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నందువలన ద్వితీయ ప్రణాళికా కాలంలో ప్రయాణీకుల రద్దీ తగ్గే అవకాశం ఎక్కువగా కనబడటం లేదని రైల్వేల ఉపమంత్రి అన్నారు.

సరుకుల రవాణాకు ప్రాధాన్యం ఇచ్చిన ఫలితంగా కొత్త మినహాయింపులు ఇవ్వటం ఎల్లాప్పుడూ ప్రస్తుతం వున్న సౌకర్యాలకు అందులో ముఖ్యంగా విద్యార్థులు, కేసులు పర్యటన సౌకర్యాల తగ్గింపు ఏమీ వుండదని చెప్పారు.

ద్వితీయ ప్రణాళికలో విజిలెన్సు మరియు ఇబ్బందులవలన రైల్వేల క్రింద కేటాయింపును రు. 1155 కోట్లకు తగ్గించాం. ఇదే దాదాపు మొత్తం ప్రణాళికలో పాల్గొనవలసి వుంది. ఉక్కుధరలు పెరిగినందున దు 80 కోట్లు లేదా వస్తుందని అందువా వేస్తున్నారు. అందువలన చెంగల్పట్ విల్లుపురం సూర్గమును విద్యుత్ మార్గంగా మార్చేపని ద్వితీయ ప్రణాళిక కాలంలో అమలు జరుగుతుందని చెప్పలేను. అయితే మదరాసును కేటాయించిన మొత్తం ఒకరంగంలో ఖర్చుకాకపోతే మరొక రంగంలో ఖర

కొర్లాం

గ్రామపెద్దలు వ్యవసాయ శిక్షణశిబిరం మూడురోజులపాటు నిర్వహించారు. శ్రీ యస్. ప్రకాశరావు (అభివృద్ధి కేంద్రం ఉద్యోగి) ప్రారంభం చేశారు. జిల్లా కలెక్టరు జనాబ్ మహిమ్ అలీఖాన్, జిల్లా వ్యవసాయ శాఖాధికారి శ్రీ యం. వి. భాస్కరరావు శిబిరం సందర్శించి తగు సలహాల నిచ్చారు. 40 మంది శిక్షణ పొందారు. వ్యవసాయ ప్రదర్శన ఏర్పాటు చేశారు.

అమ్మకము

కోటరపిల్లరు డి-6. లుల్ (డ్రోజరు పరిమితముగా వాడబడి మంచి కండిషనులో నున్నది - అమ్మకమునకు సిద్ధముగా నున్నది. కలయువారు యీ క్రింది వారితో సంప్రతింపవలయును.

పర్వత వెంకటనరసింహారావు,
శింఖవరం : అన్నవరంపోస్టు,
(తూ॥ గో॥ జిల్లా).

గార్మెంటోస్

తీరువాలలో, బ్రంతులలో మరియు అలమారులలో కీటకములు మీ విలువైన బట్టలను, పుస్తకములను పాడుచేస్తుంటే 'గార్మెంటోస్' వాడండి. 'గార్మెంటోస్'ను పెట్టిన బోట్ల కీటకములు చేరవు. ప్లాస్టిక్ డబ్బాలో వచ్చే యీ తియారు 8 లేక 9 నెలలవరకు పని చేస్తుంది.

వివరములకు :

గంటి అండ్ కంపెనీ,
28 హామామ్ స్ట్రీట్, ఫోర్ట్, బొంబాయి-1.

సెంట్రల్ రెవెన్యూస్ కంట్రోలు లాబరేటరీ

సెంట్రల్ బోర్డు ఆఫ్ రెవెన్యూవారి ఆధ్వర్యమున దేశంలో వివిధ ప్రాంతాలలో నిర్వహింపబడుతున్న లాబరేటరీలలో గ్రేడు II కెమికల్ అనిసెంట్లుగా పని చేయడానికి షెడ్యూలు తెగకులు/ తెగల అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. ఉద్యోగాలు ప్రస్తుతం 28-2-1959 వరకే మంజూరయినా, ఆ ఏటి కాయేడు పొడిగింపబడవచ్చును. 5 కాలీలు షెడ్యూలు తరగతుల వారికి, 2 షెడ్యూలు తెగల వారికి కేటాయింపబడ్డాయి. కనీస యోగ్యతలు: ఏ భారతీయ విశ్వవిద్యాలయం నుండి అయినా ఎమ్. ఎస్. సి (కెమిస్ట్రీ) డిగ్రీ లేక తత్సమానమైంది. కెమిస్ట్రీలో రిసెర్చి పద్ధతులలోగాని, ఎనలిటికల్ పద్ధతులలోగాని రెండువీర్లు అనుభవం వుంటే మంచిది. వయస్సు: 1958జూలై 1వ తేదీనాటికి 80ఏళ్ళు దాటరాదు. ప్రారంభ జీతము: రూ. 200/- (ఇతర అలవెన్సులతో రూ. 160-10-880 స్కేలులో), యోగ్యతలు మొ॥ వివరాలతో, అటెస్టు చేయబడిన యోగ్యతా పత్రాలు, విద్యార్హతలు, షెడ్యూలు కుల సర్టిఫికేటుతో దరఖాస్తులు 25-5-1958 తేదీలోగా చీఫ్ కెమిస్టు, సెంట్రల్ రెవెన్యూస్ కంట్రోలు లాబరేటరీ, అగ్రికల్చరల్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూటు పి. ఓ. న్యూఢిల్లీ-12, వారికి పంపుకోవాలి. ఇంటర్వ్యూకు ఎన్నుకోబడ్డ అభ్యర్థులు ఢిల్లీ, బొంబాయి, కలకత్తా, మద్రాసులలో ఏదో ఒక దగ్గర స్థలానికి వెళ్ళడానికి అనుమతి ఇవ్వబడుతుంది. ఎన్నుకోబడిన అభ్యర్థి బాధ్యతను చేపట్టడానికి లాబరేటరీలో చేరడానికి సంసిద్ధంగా వుండాలి. DA-571 (1)

ఆంధ్రపత్రిక

సచిత్ర వారపత్రిక

బుధవారం 21-5-58 | 60 పేజీలు: 25 నయాపైసలు

మధ్య పేజీలలో :

స్వర్గసీమ : [పెద్ద కథ] "సాక్షుడు"

★ ★

కూచిపూడి నాట్యం
సగాస్త్రీయమైనది కాదుట!
తుమ్మలపల్లి సీతారామారావు

★ ★

పెరట్లో నయాపైసలు	[కథ]	రాజేంద్ర
సూర్యోదయం	[కథ]	పణతుల రామచంద్రయ్య
పెళ్ళిమూడులు	[కథ]	"దీహరా"
ఒంటిబ్రతుకు	[కథ]	అవధాని
నిజాలు	[కథ]	అన్. ఎం. చిదంబరం
నాకును (జనితాలోకం)	[వ్యాసం]	కే. శ్రీనివాసమ్మ
వైనవ్య నియమాలు	[వ్యాసం]	శ్రీమతి విద్య

★

[illegible]

ప్రభుత్వ అజిమాయిషి

ప్రతిదానికీ తగదని శ్రీ నెహ్రూ భావం

న్యూఢిల్లీ, మే 15 : వ్యక్తి స్వాతంత్ర్యానికి ఎక్కువ ప్రాధాన్యాన్నియిస్తున్నందువల్ల ప్రతి వ్యవస్థకు ప్రభుత్వ అజమాయిషీ ఉండటం తప్పకు ఎంతమాత్రం యిష్టంలేదని శ్రీ నెహ్రూ అన్నారు.

కాంగ్రెస్ సంస్థ అధికార పత్రిక అయిన 'ఇకనామిక్ రివ్యూ'లో సామ్యవాదంపై తన అభిప్రాయాలను వివరిస్తూ, ప్రధానంగా పేర్కొన్నారు.

ఇటీవల జరిగిన అఖిల భారత కాంగ్రెస్ సంఘ సమావేశంలో శ్రీ నెహ్రూ యీ అంశాన్ని గురించి మాట్లాడారు. ఈ పత్రిక, శ్రీ నెహ్రూ ప్రసంగాన్ని యథాతథంగా ముద్రించింది.

ఈ ప్రసంగంలో శ్రీ నెహ్రూ యింకా యిలా వివరించారు: ప్రభుత్వమే సర్వాధికారాలను గ్రహించి, దాదాపు సమస్త కార్యకలాపాలను నిర్వహించే ప్రభుత్వ సామ్యవాదాన్ని నేను అంగీకరించను. ఇది చాలా తీవ్రమైనది.

ఈ సామ్యవాదాన్ని అధికంగా కూడా ఎక్కువ కేంద్రీకరణతో చేయబూనితే కేవలం, అధికారాన్ని యావత్తూ ఒకచోట కేంద్రీకరింపజేసినట్లు అవుతుంది

'కాబట్టి అధికారాన్ని వికేంద్రీకరింపజేయటమే నా అభిమతము. అయితే ఇనుము, ఉక్కు, రైలింజన్లలాంటి భారీ పరిశ్రమలను వికేంద్రీకరింప లేనూట నిజమే. కాని బాధ్యతైనంతవరకు సమాకార పద్ధతిపై చిన్న చిన్న పరిశ్రమలను ఏర్పాటు చేసుకోవచ్చును. నీటిమీద ప్రభుత్వ ఆధ్వర్యం మామూలుగా ఉండే పద్ధతిలో ఉంటుంది. దీన్ని గురించి నాకు పట్టుదల ఏమీ లేదు. అనుభవాన్నిబట్టి విషయాలు గ్రహించి, మనకులోచిన పంథాను మనము అనుసరించాలి.'

యువజనోత్సవాలలో గెలుపొందిన నాటకాలు

పత్తేనపల్లి, మే 12 : పత్తేనపల్లి తాలూకా యువజనోత్సవాలలో పాల్గొని గెలుపొందిన నాటకసమాజాలు, నటులవివరాలు : ప్రథమ బహుమతి పొందిన నాటకం: పౌరాణిక నాటకాలు : సాంబమూర్తి నాట్యమండలి, గణపవరం. (గయోపాఖ్యానము) పౌరాణిక నాటకాలు: "పేద పుత్రులు" యువజన కాంగ్రెస్ నాట్యమండలి (గార్లపాడు), నాటికలు: "కష్టజీవులు" నవ్యాంధ్ర నాట్యమండలి (ఉప్పలపాడు) బాలనాగమ్మ: మాయలఫకీరుపాత్ర ప్రత్యేక పాట: ప్రథమబహుమతి : శ్రీ వానిరెడి సుబ్బారావు (పత్తేనపల్లి), ద్వితీయబహుమతి: శ్రీ డి. వెంకటరావు (కోనూరు), ప్రతేకబహుమతి : శ్రీ మేకల లక్ష్మీనారాయణ (ఉప్పూడి).

సంగీత పోటీలు : (లేత సంగీతం) ప్రథమబహుమతి : శ్రీ పి. దలపతిరావు. ద్వితీయబహుమతి: శ్రీ జె. కోటిరెడ్డి, తృతీయబహుమతి : శ్రీ సాధు పర్వతనారాయణ, ఏకపాత్రాభినయం: శ్రీ అనుములబాబుల్ రెడ్డి, (కోనూరు) ప్రథమ బహుమతి. శ్రీ సాధు పాంబమూర్తి-యోగ్యతాపత్రం, రంగాలంకరణ : శ్రీ యం. మధుసూధనరావు (పత్తేనపల్లి) యోగ్యతాపత్రం.

ఉర్దూ భాషకు ప్రోత్సాహం

కాంగ్రెస్ కార్యవర్గ నిర్ణయం

న్యూఢిల్లీ, మే 15 : ఉర్దూ భాష మాట్లాడే ప్రజలు అధికంగా ఉన్నచోట విద్యావిధానంలోను, ఉపయోగంలోను ఆ భాషకు ప్రాంతీయ భాషగా తగిన ప్రోత్సాహం ఇవ్వాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కాంగ్రెస్ కార్యవర్గం సూచించింది.

జాతీయ భాషలకు సంబంధించిన తీర్మానంలో కార్యవర్గం పైరీతిని పేర్కొంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగాలలో చేరడానికి అల్ప సంఖ్యాకులకు పూరి అవకాశాలనియాలనీ, ఈ విషయంలో భాష, ఇతర రంగాలకు సంబంధించిన ఆడ్డంకులను తొలగించాలనీకూడా ఈ తీర్మానంలో స్పష్టంచేశారు.

జాతీయైక్యతలోను, సంక్షేమ భావంలోను పార్టీ విశ్వాసాన్ని పునరుద్ఘాటిస్తూ సంక్షేమభావంతో భారత దేశ ఐక్యమత్యాన్ని పటిష్టం చేయవలసిందని ప్రజలను కోరుతూ మరో తీర్మానం చేశారు.

క్రిందటివారం జరిగిన అఖిల భారత కాంగ్రెస్ సంఘ సమావేశంలో ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ పదేపదే పైరెండు విషయాలనూ ప్రస్తావించడంవల్ల, ఈ తీర్మానాలను కార్యవర్గం తీర్మానించింది. జాతీయైక్యత, భాషా సమస్యలపై కాంగ్రెస్ విధానాన్ని ఈ తీర్మానంలో తిరిగి పేర్కొన్నారు. రాజకీయాలలో పలు మతవాదం ప్రబలుతోందన్న ప్రధానమంత్రి ఆందోళన ఈ తీర్మానంలో కనిపిస్తోంది.

ప్రాంతీయభాషగా ఉర్దూను ఉపయోగించడానికి కార్యవర్గం కొన్ని సూచనలు చేసింది. 1. తెలిదండ్రులు గాని, రక్షకులుగాని తమ పిల్లల మాతృభాష ఉర్దూ అని చెప్పితే, ఆ పిల్లల కందరికీ ఉర్దూ భాషలోనే ప్రాథమిక విద్యను గరపాలి; పరీక్షలు కూడా ఉర్దూలోనే జరపాలి; 2. ఉర్దూ ఉపాధ్యాయులకు తగిన శిక్షణా సౌకర్యాలు, తగిన ఉర్దూ పాఠ్య పుస్తకాలకు అవసరమైన ఏర్పాట్లుచేయాలి.

(3) సెకండరీ విద్యలో బోధనలో కూడా ఉర్దూకు తగిన అవకాశాలు కల్పించాలి.

(4) మరోభాషలోనికి తర్జుమాచేయనవసరం లేకుండానే ఉర్దూలో దస్తావేజులను, దరఖాస్తులను, విజ్ఞప్తులను అన్ని కోర్టులలోను, కార్యాలయాలలోను ఆమోదించాలి.

(5) ముఖ్యమైన శాసనాలను, నిబంధనలను, ప్రకటనలను ఉర్దూభాషలో కూడా జారీచేయాలి.

(6) ఉర్దూ భాషాభివృద్ధికి ఇతర విధానాలలోకూడా తగిన ప్రోత్సాహం ఈయాలి.

ఈ విషయంలో ప్రభుత్వ విధానానికి పూర్తి ప్రచారానికి ఈయడమే కాకుండా, యీ విధానం పూర్తిగా అమలు జరిగేటట్లు చూడాలని తీర్మానములో పేర్కొన్నారు.

రాజ్యాంగంలో, జాతీయభాషల్లో ఉర్దూను పేర్కొన్నారు. అయితే ఈ విషయంలో కొన్ని అనుమానాలు ప్రబలాయి. దేశంలో చాలా మందికి ఉర్దూ మాతృభాషకాని ప్రస్తుతం ఇది ఏ రాష్ట్రంలోనూ అధికసంఖ్యాకుల భాషకాదు, జమ్ము, కాశ్మీర్‌లో ప్రభుత్వ భాషగాను, ఆంధ్రప్రదేశ్‌లో ప్రాంతీయభాషగాను ఉర్దూను గుర్తించారు. ఈభాష భారతదేశంలోనే ఆవిర్భవించింది. ముఖ్యంగా ఉత్తరభారత దేశంలో ఇది వందలాది సంవత్సరాలుగా అభివృద్ధిఅయింది. ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, బీహార్, పంజాబులలోను, దేశంలో మరికొన్ని ప్రాంతాలలోను ఈ భాష బాగా ఉపయోగంలోవుంది. ఈ భాషలో అనేక వారపత్రికలు, వార, మాసపత్రికలు ఉన్నాయి. ఉర్దూలో అనేక పుస్తకాలు, గ్రంథాలు వస్తున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వోద్యోగాలలో అల్పసంఖ్యాకులకు పూరి అవకాశాలనియాలి. ఈ విషయంలో భాషకు, ఇతర విధానాలకు సంబంధించిన ఆడంకులను తొలగించాలి. అందువల్ల ఉర్దూభాష వ్యాప్తిగా ఉన్నచోట ఈభాషకు ప్రాంతీయభాషాస్థానాన్ని ఇచ్చి, విద్యాబోధనకు, ఉపయోగానికి తగిన పదుపాయాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కల్పించాలని కార్యవర్గం అభిప్రాయపడుతోందని ఈ తీర్మానంలో పేర్కొన్నారు.

శ్రీమతి అబ్బూరు కమలాదేవికి సన్మానం

గుంటూరు, మే 14: ఇటీవల ఈ పట్టణంలో విజయవాడ కమలా నాట్యమండలివారు ప్రదర్శించిన "సుగుణోత్సవం" నాటకంలో శ్రీకృష్ణునిపాత్ర ధరించిన శ్రీమతి అబ్బూరి కమలాదేవికి సన్మానం జరిగింది.

శ్రీమతి కమలాదేవి మహిళా కళాశాలను ప్రవేశించిన తొలి మహిళ. ఆమెకు స్వస్తి మహిళామండలి కార్యదర్శి శ్రీమతి బూరుగుపల్లి సూర్యకాంతమ్మ పుష్పమాలలు వేసి సత్కరించారు.

తెనాలిలో భీమాసంస్థ శాఖా కార్యాలయం

గుంటూరు జిల్లా కాంగ్రెసు వినతి

బాపట్ల, మే 13 : జిల్లా కాంగ్రెసు కార్యవర్గం నిన్న ఇక్కడ శ్రీ ఉన్నవ చింపయ్య అధ్యక్షులను సమావేశమై, తెనాలిలో జీవిత భీమాసంస్థ శాఖా కార్యాలయాన్ని ఏర్పాటు చెయ్యవలసిందిగా సంస్థ అధికారులకు విజ్ఞప్తి చేసింది.

కొమరాను మండల కాంగ్రెసు ఏర్పడినందువల్ల ఆమండలానికి దీనిపై సభ్యులతో తాత్కాలిక సంఘాన్ని నియమించడమైనది: అధ్యక్షులు శ్రీ రావి నరసింహారావు; సభ్యులు శ్రీయుతులు కె. వెంకట్రాయుడు, జి. సుబ్బారావు, కె. మల్లయ్య, శ్రీమతి రావి దుర్గాంబ.

జిల్లా కాంగ్రెసు ఆర్థిక పరిస్థితిని అభివృద్ధి పరిచేందుకు శ్రీ ముంతేవ వెంకట్రాజు సమావేశకర్తగా, కార్యవర్గం ఒక ఉపసంఘాన్ని నియమించింది. దీనిలో శ్రీయుతులు కొల్లా వెంకటేశ్వర్లు, శ్రీ తి వెంకటేశ్వర్లు, వి. పట్టాభి నారాయణరావు, కె. వంగళ రెడ్డి సభ్యులు.

నరసరావుపేట తాలూకాలో రాజకీయ పాఠశాలను నెలకొల్పాలని సమావేశం నిశ్చయించింది. ఇందుకు తగిన యేర్పాటు చేయడానికి శ్రీ ఎస్. కోటిరెడ్డి సమావేశకర్తగా ఒకఉపసంఘాన్ని నియమించింది. జిల్లాలో పొదుపు ఉద్యమ ప్రచారాన్ని సాగించేందుకు, యువజన కాంగ్రెసు, కిసాన్ కాంగ్రెసు, మహిళా కాంగ్రెసు, కార్మిక కాంగ్రెసు సంఘాలను నిర్మించడమైనది.

అంబత్తూరు ఆంధ్రసంఘం వార్షికోత్సవం

మద్రాసు, మే 12 : అంబత్తూరు ఆంధ్ర సంఘం పండుగ వార్షికోత్సవం 10వ తేదీన శ్రీ పి. జె. గుప్త బాలికల పాఠశాల భవనంలో జరిగింది.

సభికుడు "కవినూ" పత్రికా సంపాదకుడు శ్రీ మధుసూరి అధ్యక్షతన సభ జరిగింది. శ్రీ టి. బాలకృష్ణరావు ప్రార్థన గీతం గానంచేశారు. శ్రీ జి. వెంకటేశన్ సభికులకు స్వాగతం చెప్పారు. కార్యదర్శి శ్రీ రాజారావు వార్షిక నివేదిక సమర్పించారు. సభాధ్యక్షుడు మాట్లాడుతూ, రాష్ట్రేతర ఆంధ్రులు ప్రతి చోట ఇలాంటి సంఘాలను ఏర్పాటు చేసుకుని, ఐకమత్యంతో ఉండాలని పలహా చెప్పారు. శ్రీ కె. సత్యనారాయణ కూడా ఉపన్యసించారు. వివిధ ఆటల పోటీలలో గెలుపొందిన వారికి శ్రీ ఎం. ఎస్. రామారావు భార్య బహుమతులు పంచిపెట్టారు. సంఘ సభ్యులు "జగయ్య పెళ్ళి" అను నాటికను శ్రీ ఎస్. వాసుదేవన్ బృందం వాద్య సంగీత సహకారంతో పదర్శించారు. శ్రీ పి. శంకరశాస్త్రి నటుల శక్తిసామర్థ్యాలను కొనియాడారు.

భారత రాయబారికి టిటో విందు

బెల్గ్రేడ్, మే 14: ఇక్కడి భారత రాయబారి శ్రీ రాజేశ్వర్ దయాళ్, పాకిస్తాన్‌కు హైకమీషనర్ గా వెళ్లుతున్న సందర్భంలో, యుగోస్లావియా అధ్యక్షుడు శ్రీ టిటో విందు చేశారు.

ఈ క్రొత్త ఉద్యోగంలో ప్రవేశించడం కోసం, శ్రీ దయాళ్ త్వరలో యిక్కడినుంచి బయలుదేరి వెళ్తారు.

జెన్సస్ సంస్థకు పాలక మండలి ఏర్పాటు

ముంద్రా పరిశ్రమలలో ఒకటి

న్యూఢిల్లీ, మే 15 : కలకత్తాలోని జెన్సస్ సంస్థ యాజమాన్యాన్ని స్వాధీనపరచుకోవటంకోసం, ఒక పాలక మండలిని నియమిస్తూ, భారత ప్రభుత్వం ఒక ప్రకటన చేసింది.

జీవిత భీమాసంస్థ పెట్టుబడుల విషయమై యిటీవల జరిగిన దర్యాప్తులో దీని ప్రభావం వచ్చింది. ముంద్రా సంస్థలో యిదికూడా ఒకటి.

ఈ సంస్థ పనిచేసే తీరును పరిశీలించగా, దీని కార్యకలాపాలు, యితర పరిశ్రమలకు, ప్రజాశ్రేయస్సుకు అత్యంత హానికరంగా ఉన్నట్లు గుర్తించిన మీదట, పరిశ్రమలచట్టం (అభివృద్ధి క్రమబద్ధము) ప్రకారం, యీ చర్య తీసుకొన్నట్లు కేంద్ర వాణిజ్య పరిశ్రమలశాఖ ప్రకటించింది. ఈ ఏర్పాటు మూడు సంవత్సరాలపాటు అమలు జరుగుతుంది.

భారత వాణిజ్య, పరిశ్రమ మండలుల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ బిజయ్ ప్రసాద్ సింగ్ రాయ్, యీ పాలక మండలికి అధ్యక్షుడుగా నియమితులైనారు. ఇతర సభ్యులు: డాక్టర్ బి. డి. కలేల్కర్, (వాణిజ్య, పరిశ్రమశాఖ పారిశ్రామిక సలహాదారు), పశ్చిమ బెంగాల్ పరిశ్రమలశాఖ కార్యదర్శి, శ్రీ యస్. డి. శ్రీనివాసన్ (జీవిత భీమా సంస్థ), శ్రీయుతులు యస్. యస్. హెచ్. నీల్సెల్, సి. వి. గ్రహామ్, సి. ఇ. కార్లిక్, ఏ. హెచ్. మిచ్చెల్.

జీవిత భీమాసంస్థ పనుపున, యీ సంస్థలో పనిచేస్తున్న శ్రీ టి. డి. మూర్కన్, యీ పాలక మండలికి కార్యదర్శిగా ఉంటారు.

ఈ సంస్థ ఆర్థిక వ్యవహారాలను చూచేందుకుగాను మరో సభ్యుణ్ణి తరువాత చేస్తారు.

అరణ్యకండ్రిగ వద్ద విద్యార్థి సైనిక శిబిరం

విద్యామంత్రి తనిఖీ

నగరి, మే 14 : అరణ్యకండ్రిగ వద్ద ఏర్పాటైన విద్యార్థి సైనిక శిబిరాన్ని రాష్ట్ర విద్యామంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభి రామారావు తనిఖీ చేశారు,

మంత్రికి విద్యార్థి సైనికులు సైనిక వందనం సమర్పించారు. మండల కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కె. సి. ఆర్. విశ్వనాథశెట్టి, డిప్యూటీ కలెక్టరు మేనేజరు శ్రీ కొండారెడ్డి, జిల్లా విద్యా శాఖాధికారి, చిత్తూరు తహశీల్దారు, శిబిర నిర్వాహకులు స్వాగతం చెప్పారు. శ్రీ పట్టాభిరామారావు శిబిర కార్యక్రమాలను తనిఖీ చేసి, పుత్తూరుకు బయలు దేరి వెళ్ళారు. అక్కడ ఆయనను పోర్టు ఉన్నత పాఠశాల విద్యార్థులు, శ్రీయుతులు ఎం. శ్రీనివాసముదలి, ఎల్. మునిరామయ్య కలుసుకుని సంస్థ స్థితిగతులను వివరించారు.

మంత్రి వెంట శ్రీ ఎన్. సి. దంగల్వరాయవాయుడు ఉన్నారు. (స్వ. వి.)

విశాఖజిల్లాలో ప్రాజెక్టుల నిర్మాణం

కిసాన్ సమ్మేళనం వినతి

అనకాపల్లి, మే 12 : విశాఖపట్టణం జిల్లాలోని కారదా, వరహా, భీమసింగి, చంపావతి వరదులపై వెంటనే ప్రాజెక్టులు నిర్మించి ఆహారధాన్యాల కొరతను నివారించాలని జిల్లా కిసాన్ సమ్మేళనం నిన్న ఇక్కడ సమావేశమై ప్రభుత్వానికి విజ్ఞప్తిచేసింది.

సమావేశానికి శ్రీ చీకటి పరశురామనాయుడు అధ్యక్షతవహించారు. జిల్లాలోని అన్ని తాలూకాలనుంచి దాదాపు 100 మంది కార్యకర్తలు హాజరయ్యారు. జిల్లా కిసాన్ సమ్మేళన కార్యదర్శి శ్రీ బి. అప్పారావు మాట్లాడుతూ, నీటి పారుదల వసతుల కొరతవల్లా, అధిక పన్నులవల్లా రైతులు ఎదుర్కొనవలసి వస్తున్న ఇబ్బందులను వివరించారు. కాంగ్రెసు అధిష్ఠానవర్గం, రాష్ట్ర కాంగ్రెసు అధికారవర్గం శ్రీ గోతు లచ్చన్నపట్ల అనుసరించిన విధానాన్ని సభాధ్యక్షుడు తీవ్రంగావిమర్శించారు.

రాష్ట్రంలో పెరుకు రైతులకు జరుగుతున్న అన్యాయాలను నివారించటానికి శ్రీ టి. ఎస్. వెంకటసుబ్బారెడ్డి సంఘం చేసిన సిఫార్సులను వెంటనే అమలు జరపాలని సమావేశం ప్రభుత్వాన్ని అర్థించింది. రాష్ట్రంలో ఉత్తరాంధ్ర ప్రజలకు అనేక సందర్భాలలో అన్యాయం జరుగుతోందనీ, ఇకమీదట ఇలాంటి అన్యాయాలు జరుగకుండా తగుదర్యలు తీసుకోటానికి ఉత్తరాంధ్ర మహాసభను జరిపించాలనీ నిర్ణయించడమైనది. ఈ మహాసభను ఏర్పాటు చేయటానికి జిల్లా కిసాన్ సమ్మేళనం అధ్యక్షుడు కార్యదర్శులకు సమావేశం అధికారమిచ్చింది.

శ్రీ బి. నరసింహాచారి వందన సమర్పణం చేశారు.

కాకినాడలో వైద్య కళాశాలకు భవనాలు

కాకినాడ, మే 13 : వైద్యశాఖ డైరెక్టరు మేజరు శ్రీ కె. యస్. రావు నిన్న వచ్చి ఆసుపత్రి కళాశాలయ భవనాలను పరిశీలించారు. వైద్య కళాశాల సంఘం చూచించిన మార్పులను చేస్తే ఈభవనం కళాశాల భవనంగా ఉపయోగపడుతుందని చెప్పారు. కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, నియామకం గురించి సంఘ సభ్యులతోను, పురపాలక అధ్యక్షులతోను శ్రీ కె. యస్. రావు మాట్లాడారు. తృతీయ పంచవర్ష ప్రణాళికా కాలంలో కాకినాడ ప్రభుత్వాస్పత్రిలో కళాశాల విద్యార్థులకు వైద్యవిషయాల బోధనకు వీలుగా కొన్ని ఏర్పాట్లు చేసేందుకు ప్రయత్నిస్తామన్నారు.

రాష్ట్రప్రాథమికోపాధ్యాయ సమాఖ్య నిర్ణయం

ఏలూరు, మే 12: త్వరలో ఏర్పాటు కానున్న రాష్ట్ర ఎసవసభకు ఉపాధ్యాయ నియోజకవర్గాల నుంచి పోటీ చేస్తున్న శ్రీయుతులు సింగరాజు రామకృష్ణయ్య, పి. రామమూర్తిగారలను బలపరచాలని ఆంధ్రప్రదేశ్ ప్రాథమికోపాధ్యాయ సమాఖ్య కేంద్రమండలి నిన్న ఇక్కడ సమావేశమై నిర్ణయించింది.

సమావేశానికి శ్రీ పి. హెచ్. లక్ష్మయ్య అధ్యక్షతవహించారు. శ్రీ కె. నాగముని ఆయవ్యయాల నివేదిక సమర్పించారు.

గతి శాసనసభా సమావేశాలలో విద్యామంత్రి శ్రీ పట్టాభిరామారావు, శ్రీ కట్లూరి సుబ్బారావు ఉపాధ్యాయులను కించపరిచే విధంగా ప్రసంగించినందుకు సమావేశం అసమ్మతి తెల్పింది.

శ్రీయుతులు సింగరాజు రామకృష్ణయ్య, పి. రామమూర్తి అభ్యర్థిత్వాలను బలపరుస్తూ ప్రచారం సాగించేందుకు, ఇతర అభ్యర్థుల దరఖాస్తులు పరిశీలించి, నిర్ణయించేందుకు శ్రీయుతులు పి. హెచ్. లక్ష్మయ్య, వి. విజయరామరాజు, ఎస్. సీతారామాచారి గారలతో సమావేశం ఒక ఉపసంఘాన్ని నియమించింది.

నగరేశ్వరాలయంలో విగ్రహప్రతిష్ఠ

రాయదుర్గం, మే 14 : శ్రీ చింద నూరు నాగప్పగారి బహూకరించిన శ్రీ శన్మకోపరి కేశ్వరీ విగ్రహమును, అర్థవస్త్రి, గూడా ఇబ్బంద్ర సంఘం బహూకరించిన బుద్ధ విగ్రహమును శ్రీ ఎల్లారి భాస్కరపంతులు పెద్దలు కలసి శ్రీ నగరేశ్వర దేవాలయంలో ప్రతిష్ఠించారు. దాతృణులకు పండితులకు అన్నదానం జరిగింది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
చిట్ టెండరు నోటీసు

వరంగలు లోని వరంగలు సర్కిల్ నూపరింటెండింగు ఇంజనీరు పి. డబ్ల్యు. డి. చే 1958-జూన్ 5 తేదీ మధ్యాహ్నం 3 గం॥ వరకు మహబూబాబాద్ నుంచి ఇల్లందు వరకు 10వ మైలు నుంచి 22 వరకు ఆర్ అండ్ బి డివిజనులో ఖమ్మం జిల్లాలో 2వ సెక్షనులో రోడ్డు నిర్మించుటకు నిర్ణీత ఫారములో టెండర్లు కోరబడుతున్నవి.

టెండరు డాక్యుమెంటును వరంగల్ సర్కిల్ యొక్క నూపరింటెండింగు ఇంజనీరు, పి. డబ్ల్యు. డి. నుంచి 22-5-58 నుంచి 4-6-58 వరకు ఆఫీసు పనిచేయు వేళలలో అందుకు దరఖాస్తుతో పాటు రు. 27.56 న॥ పైసల చలానును జతపరచి పొందవచ్చును. ఈ చలాను మొత్తంలో అమ్మకం పన్ను కూడా చేరియున్నది. ఈ డబ్బు వాపసుచేయబడదు. చలానును డివిజనల్ ఇంజనీర్, పి. డబ్ల్యు. డి. ఆర్. అండ్ బి అదిలాబాదు, నిర్మల్‌లో 'III ఇతర చెల్లింపులు' క్రింద క్రెడిట్ చేయవలెను. టెండరుతోపాటు జమకట్టవలసిన ధరావత్తుడబ్బురు. 11,650లు.

టెండర్లు అదేరోజు సాయంత్రం 3 గం. 15ని.లకు తెరువబడుతాయి. పని పూర్తికాలమునకు గడువు 12నెలలు.

(సం.) పి. చంద్రరావు,
సూపరింటెండింగు ఇంజనీరు,
పి. డబ్ల్యు. డి. వరంగలు సర్కిల్,

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
చిట్ టెండరు నోటీసు

అనిఫాబాదు నేమను రోడ్డులో 30వ మైలు నుంచి అదిలాబాదు జిల్లాలో కొత్తపేట-కాగజ్ నగర్ మీదుగా సిరుపూరు వరకు రోడ్డువేయుటకు వరంగల్‌లోని, వరంగల్ సర్కిల్ నూపరింటెండింగు ఇంజనీరు, పి. డబ్ల్యు. డి. చే నిర్ణీత ఫారములో 5-6-58 తేదీ మధ్యాహ్నం 3 గం॥ వరకు సీలు చేయబడిన టెండర్లు కోరబడుతున్నవి.

టెండరు డాక్యుమెంటును వరంగల్ సర్కిల్ యొక్క నూపరింటెండింగు ఇంజనీరు, పి. డబ్ల్యు. డి. నుంచి 22-5-58 నుంచి 4-6-58 వరకు ఆఫీసు పనిచేయు వేళలలో అందుకు దరఖాస్తుతోపాటు రు. 24.48 న. పైసల చలానును జతపరచి పంపవలెను. ఇందులో అమ్మకం పన్ను కూడా చేరియున్నది. ఈ డబ్బు వాపసుచేయబడదు. చలానును డివిజనల్ ఇంజనీరు, పి. డబ్ల్యు. డి ఆర్ అండ్ బి ఖమ్మంకు III ఇతర చెల్లింపులు క్రింద క్రెడిట్ చేయవలెను. టెండరుతోపాటు జమకట్టవలసిన ధరావత్తుడబ్బురు. 11,650లు.

టెండర్లు అదేరోజు సాయంత్రం 3 గం. 15ని.లకు తెరువబడుతాయి. పని పూర్తికాలమునకు గడువు 12నెలలు.

(సం) పి. చంద్రరావు,
సూపరింటెండింగు ఇంజనీరు,
పి. డబ్ల్యు. డి. వరంగలు సర్కిల్,

ఉత్సాహవంతులుకండి! లాలిత్యంపొందండి!
శోభచేకూర్చుకోండి! రోజంతా!

చార్మిస్ టాల్కమ్ పౌడర్ వాడిన విమ్మట మీరిలా వుండగలరు చార్మిస్ చల్లదనం చేకూర్చి, ఉత్సాహం, ఉల్లాసం కలిగిస్తుంది... మరులు గలిపే ఆనంద ప్రదమైన వాసన కలిగి వున్నది.

చార్మిస్
టాల్కమ్ పౌడర్
ఆనంద ప్రదమైన వాసన కలిగి వున్నది.

మీకు అధిక శక్తి ఉండవలెను



మీరు అశక్తులుగానుండి అలసియున్నారా ?
మీరు జవసత్త్వ హీనంగా నున్నారా ?
అయితే మీకు గ్లూకోవిటా కావాలి.
గ్లూకోవిటా మీకు శక్తిని కలిగిస్తుంది.
గ్లూకోవిటా యందు తక్షణం శక్తినగు పట్టి రూపంలో ముఖ్యావశ్యకమైన నెత్తురు-శక్కెర అన్నవి — కాబట్టి గ్లూకోవిటా మీకు శీఘ్రంగా సత్వరదర్లా మీకు అవసరమైనటువంటి శక్తిని, జవసత్త్వములను గలిగించును.

గ్లూకోవిటా
తక్షణ శక్తిని కలిగించును

Glucovita GLUCOSE-D

యజమానులు కార్మికులు ఒప్పుకుంటే 'పరిష్కర్తృత్వం' రద్దు

కార్మికశాసనాలు సరిగా అమలు జరగడంలేదని శ్రీ నందా అసంతృప్తి

నైనితాల్, మే 15 : యజమానులు, కార్మికులు ఆమోదిస్తే, చట్టంలోవున్న నిర్బంధ పరిష్కర్తృత్వపు పద్ధతిని రద్దు చెయ్యడానికి ప్రభుత్వానికి ఎంతమాత్రం అభ్యంతరం లేదని కేంద్ర కార్మికమంత్రి శ్రీ నందా 15వ రాష్ట్ర కార్మికమంత్రుల సభలో మాట్లాడుతూ అన్నారు.

కార్మికులు స్వంతబలాన్ని పంచుకోవడం తనకు చాలా ఇష్టమైనవిషయం అని, అయితే అశక్తి కార్మికులదగరవున్నదా అని తనకు అనుమానం అని కూడా శ్రీ నందా ఈ సందర్భంలో అన్నారు.

పరిశ్రమలలో కార్మికులకు భాగస్వామ్యం కల్పించడం విషయమై రాష్ట్రాలు గట్టిగా ఆలోచించవలసి వ

చిట్ టెండరు నోటీసు

గుంటూరువాటర్ సప్లయి స్కీముపనకు కావలసిన వర్క్స్ ఆఫ్ అల్యూమినా గుంటూరుజిల్లా, పంగం జాగర్లమూడి, నీటివడ్డ సప్లయి చేయుట కు K-2 కాంట్రాక్టు పదిని మీద సీలువేసిన టెండర్లు ఎగ్జిక్యూటివ్ యింజనీరు, పబ్లిక్ హెల్త్ డివిజన్, విజయవాడ వారి చేతి లోపల 10-6-58 సా॥ 3 గం॥ల వరకు అందుకొనబడును. ధరావత్తు రు. 500/-

టెండరు డాక్యుమెంట్లు, ఖరీదు (క్రింద పెట్టు 1 చేతి రు. 2 చెల్లించి ఎగ్జిక్యూటివ్ యింజనీరు, పబ్లిక్ హెల్త్, పోస్టు బాక్సు నెం. 865, విజయవాడ-2 వారి వద్దనుండి పొందవచ్చును. టెండరు డాక్యుమెంట్లు ఖరీదు ఎటి పంచర్యములోను, తిరుగు రాదు. టెండరు డాక్యుమెంట్లు 14-5-1958 నుండి 5-6-1958 వరకు అమ్మబడును.

కొత్త సుబ్బారావు,
ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, (P.H) విజయవాడ.

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం
చిట్ టెండరు నోటీసు

మహబూబ్ బాగు నుంచి ఇల్లందు వరకు 0 మైలునుంచి 10 మైలువరకు భద్రపరిచేను రోడ్డును వరంగల్లుజిల్లా, ఆర్. అండ్ బి డివిజనులో రోడు నిర్మించు పనికి వరంగల్ లోని వరంగల్ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీరు, పి. డబ్ల్యు. డి. చే 5-6-58 మధ్యాహ్నం 3 గం॥ వరకు (భారతీయ కాలమానం) నిర్ణీత ఫారములో సీలు చేయబడిన టెండర్లు కోరబడుతున్నవి.

టెండరు డాక్యుమెంట్లను వరంగలు లోని వరంగలు సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీరు, పి. డబ్లు. డి. నుంచి ఆఫీసు పనిచేయు వేళలలో 22-5-58 నుంచి 4-6-59 వరకు రు. 19.38న. పైన కొరకు చలానుపంపి పొందవచ్చును. ఇందులో అమ్మకం పన్నుకూడ చేరి యున్నది. ఈ చలాను డబ్బువాపసు చేయబడదు. చలానును డివిజనల్ ఇంజనీరు, పి. డబ్ల్యు. డి. ఆర్ అండ్ బి వరంగలుకు 111 ఇతర చెల్లింపులు క్రింద క్రెడిట్ చేయబడును. ప్రతి టెండరు తో పాటు జమకట్టవలసిన ధరావత్తు డబ్బు రు. 9550.

టెండర్లు ఆదేరోజు సాయంత్రం 3 గం. 15 ని.లకు తెరువబడును.

పనిపూర్తి కావలసినగడువు 12 నెలలు.

(సం.) పి. చంద్రరావు,
సూపరింటెండింగ్ ఇంజనీరు,
పి. డబ్లు. డి. వరంగల్ సర్కిల్.

పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు.
ఆంధ్రప్రదేశ్ :-

టెండరు

కృష్ణాజిల్లా, విజయవాడలో, స్వల్ప చేతిపరిశ్రమలకు గాను, యీ దిగువ పదవారింపిన పనూలాల గల భవనములు నిర్మించుటకు, సీలు వేసిన టెండర్లు K. 2-కాంట్రాక్టు ఫారములో (శ్రీ విజయవాడ సర్కిల్, పబ్లిక్ వర్క్సు డివిజన్ విజయవాడ వారి చేతి వారి ఆఫీసు నందు 10-6-58 సా॥ 3 గం॥ల వరకు అందుకొనబడును. ధరావత్తు రు. 500/-

టెండరు డాక్యుమెంట్లను, ఖరీదు (క్రింద పెట్టు 1 చేతి రు. 2 చెల్లించి ఎగ్జిక్యూటివ్ యింజనీరు, పబ్లిక్ హెల్త్, పోస్టు బాక్సు నెం. 865, విజయవాడ-2 వారి వద్దనుండి పొందవచ్చును. టెండరు డాక్యుమెంట్లు ఖరీదు ఎటి పంచర్యములోను, తిరుగు రాదు. టెండరు డాక్యుమెంట్లు 14-5-1958 నుండి 5-6-1958 వరకు అమ్మబడును.

కొత్త సుబ్బారావు,
ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, (P.H) విజయవాడ.

కాళహస్తిలో గ్రామ సేవికలకు శిక్షణ

రాష్ట్ర ప్రణాళికా శాఖ కార్యదర్శి వెల్లడి

హైదరాబాదు, మే 14: కాళహస్తి పట్టణంలో గ్రామ సేవికల శిక్షణ కేంద్రాన్ని నెలకొల్పే విషయాన్ని మూర్తి, ప్రస్తుతం కేంద్రప్రభుత్వం పరిశీలన జరుపుతోందని రాష్ట్ర ప్రణాళికాశాఖ కార్యదర్శి శ్రీ పి. నరసింహం నిన్న ఈ పరిసరాలలోని దేవర మఠంలో మీడియాలోని మహిళా విద్యాలయంలో ప్రసంగిస్తూ చెప్పడించారు.

ఈ విద్యాలయంలో 40 మంది గ్రామసేవికలకు శిక్షణ లభిస్తోంది. వీరిని ఉద్దేశించి మాట్లాడుతూ శ్రీ నరసింహం ఇలా అన్నారు: "ప్రస్తుతం రాజేంద్ర నగరంలోను, పామర్రు కోటలోను ఉన్న శిక్షణ కేంద్రాలు కాక, కాళహస్తిలో మరొక శిక్షణకేంద్రాన్ని నెలకొల్పటం వల్ల సంవత్సరానికి 120 మంది గ్రామ సేవికలను తయారు చేయటానికి వీలు కలుగుతుంది. అయితే ఈ కేంద్రాలు రెండు అందల మీద పనిచేయవలసి ఉంటుంది. ఈ కేంద్రాలలో శిక్షణ పొందే గ్రామసేవికలంతా రాష్ట్రంలోని వివిధ సమాజాభివృద్ధి కేంద్రాలలోను, జాతీయ విస్తరణ కేంద్రాలలోను పని చేస్తారు."

"సాంఘిక సేవా కార్యక్రమాలలో తగినంతమంది సుశిక్షితులైనవారు లేక పోవటం వల్లా, అవసరమైన మేరకు ధనం లేకపోవటం వల్లా, ప్రజాసంస్థలు తగినంతగా సహకరించక పోవటం వల్లా, ఈ రంగంలో తగిన అభివృద్ధి సాధించ లేక పోయామని ప్రణాళికా సంఘం సూచించింది. వీటన్నింటికీ తోడు మరొక కారణంకూడా ఉన్నదని నేను భావిస్తున్నాను. సాంఘిక సేవా కార్యక్రమాలలో పనిచేసే స్త్రీలు ఈ నాడు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొనవలసి వస్తోంది. పురుషులు ఈ ఇబ్బందులను అర్థం చేసుకోలేరు. గ్రామీణులు తమను సక్రమంగా పోషిస్తేనే తప్ప భావంతోనే ఈ నాడు అనేకమంది స్త్రీలు సాంఘిక విద్యాశాఖాధికారుల ఉద్యోగాలకు దరఖాస్తులు పెట్టకోటంలేదు."

"రాష్ట్రంలోని మొత్తం 202 సమాజాభివృద్ధి కేంద్రాలలోను, జాతీయ విస్తరణ కేంద్రాలలోను పనిచేయటానికి 406 మంది గ్రామ సేవికలు కావాలి."

మహిళా సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టరు కుమారి జమునాబాయ్ మాట్లాడుతూ, ఈ విద్యాలయంలో శిక్షణ పొందే గ్రామసేవికలంతా రాష్ట్రంలోని సంక్షేమమండలి నిర్వహించే వివిధ కార్యక్రమాలలో పాల్గొంటారని చెప్పారు.

విద్యాలయంలో ఇప్పటికి 82 మంది గ్రామసేవికలకు శిక్షణ లభించిందనీ, వీరంతా ఇప్పుడు, విస్తరణ కార్యక్రమాలలో పాల్గొంటున్నారనీ, కమారి బాయ్ నిధుల ధర్మకర్తల మండలి ప్రతినిధి శ్రీమతి గ్యాన్ కుమారి హెడా వివరించారు.

ఆంధ్రప్రదేశ్‌లో వైద్య శాస్త్ర పరిశోధన

రు. 10 వేల కేంద్ర విరాళం

హైదరాబాదు, మే 15: కేంద్ర ఆరోగ్య మంత్రివర్గం ఆంధ్రప్రదేశ్ వైద్య పరిశోధనా సంస్థకు రు. 10 వేలు విరాళం ఇచ్చింది. భారత సమాజసేవ మహాసభ, హైదరాబాదుశాఖ రు 5 వేలు, తుయరోగసంస్థ రు. 800 లు వైద్యశాస్త్ర పరిశోధనాసంస్థకు విరాళం ఇచ్చారు.

ఉమామహేశ్వర పండితులకు సన్మానం

తణుకు, మే 18: సుమారు 20 రోజులనుంచి హిందూమతం గురించి ఉపన్యాసాలిచ్చిన శ్రీ ప్రభాకర ఉమామహేశ్వర పండితులకు నిన్న తెరుకు వాడి వరసింహంపంతులు ఆధ్వర్యంలో సన్మానం జరిగింది. ప్రజల తరఫున శ్రీ నల్లజర్ల వీరభద్రరావు శేషురిక్షాదానను హిందూమతి ధర్మప్రచారానికై సమర్పించారు. శ్రీ వాడేళ్ళ కృష్ణమూర్తి ఈ యంత్రం కొనడానికి విరాళాలిచ్చిన వారిని అభినందించారు. శ్రీ కృష్ణభగవాన్ శ్రీ నందిగాను సూర్యనారాయణ విషయంగించారు.

శ్రీ ఉమామహేశ్వర పండితులు క్రైస్తవ మత ప్రచారం చేస్తున్న తీరును వివరించారు.

తినుబండరాల విక్రయంపై నిషేధం

మదరాసు, మే 15: నగర ఆరోగ్య అధికారి డాక్టరు బి. వి. సుందరబాబు ఆహార కల్తీనిరోధక చట్టంక్రింద నగరంలో కొన్ని ఆహార పదార్థాల విక్రయాన్ని ఇవాళ్టినుండి నిషేధిస్తూ తీర్పు చేశారు. కలరా, టైఫాయిడ్ లాంటి అంటువ్యాధులు వ్యాపించకుండా ఈ చర్య తీసుకున్నారు.

విక్రయాన్ని నిషేధించిన వస్తువులలో ఖర్జూరపుపళ్లు, కోసి ఆమ్మే పళ్ళు, కండితో తినగానే మిఠాయిలు, ఇడీ, కారా, వడ, అప్పంలాంటి, పాలతో తినగూడ్యే కోవా, రసగుల్లాలాంటివి వున్నాయి.

ఆంధ్ర విశ్వ విద్యాలయం

రెండవ ఎం. బి. బి. ఎస్. పరీక్షా ఫలితాలు

వాల్తేరు, మే 15: ఆంధ్ర విశ్వ విద్యాలయం ఆధ్వర్యాన ఈ సంవత్సరం ఏప్రిల్-మే మాసాలలో జరిగిన రెండవ ఎం. బి. బి. ఎస్. పరీక్షలలో దిగువ పేర్కొన్న జట్టు, వ్యక్తులు గెలుపొందారు. ప్రథమ, ద్వితీయ బహుమతులు పొందారు.

బ్యాడ్మింటన్: ఆకీడు అయ్యన్న మెమోరియల్, కోపలి.

వాలీబాల్: కోపలి జట్టు, కాళ్ళకూరు జట్టు.

చెదురుదు: కాళ్లకూరు హరిజన జట్టు, పి. సి. హెచ్. యల్. నరసింహారెడ్డి జట్టు.

స్కిప్పింగు: కుమారి పాతూరి పద్మలక్ష్మి, కుమారి జోగి భారతిలక్ష్మి.

మ్యూజికల్ చైర్సు: కుమారి పేరేపి శివపద్మలక్ష్మి, కుమారి జోగి భారతిలక్ష్మి.

పత్రికా పోటీ: శ్రీ బి. యస్. ఆర్. సుబ్రహ్మణ్యం, శ్రీ వి.వి.సుబ్బారావు.

ఆరోగ్య శిక్షణ: కొత్తిపల్లి స్వరాజ్యలక్ష్మి, ముదునూరి సత్యనారాయణ.

సంగీతం: శ్రీమతి సి. నిర్మల, కుమారి జోగి భారతిలక్ష్మి.

ఎంబ్రాయిడరీ కుట్టు: శ్రీమతి జి. సరస్వతి, శ్రీమతి కె. సీతారామమ్మ.

లేసుపని: శ్రీమతి వి. సుబ్బాయమ్మ, శ్రీమతి కె. హరినారాయణమ్మ.

పూలు పని: శ్రీమతి జి. సరస్వతి, కుమారి టి. లక్ష్మి.

చేతి పని: శ్రీమతి సి. లీలావతి, శ్రీ ఎ. వెంకటేశ్వర్లు.

ఆసియా క్రీడోత్సవాలు

భారతీయ ఆటగాండ్ర రెండవజట్టు పయనం

కలకత్తా, మే 15: మూడవ ఆసియా క్రీడోత్సవాలలో పాల్గొనే మరో భారతీయ ఆటగాండ్రజట్టు, డమ్డమ్ విమాన శ్రేయం నుంచి యీ రాత్రి టోక్యోకు బయలుదేరివెళ్ళారు.

ఇందులో హాకీ, ఫుట్‌బాల్, వాలీబాల్, బాక్సింగ్ ఆటగాండ్రు, ఉద్యోగులు, భారతిబలింపికి సంఘం గౌరవకార్యదర్శి శ్రీ అశ్వినీకుమార్ ప్రభృతులు ఉన్నారు.

ఈ నెల 25వ భారతి హాకీ జట్టు ప్రప్రథమంగా జపాన్ జట్టుతో ఆడుతుంది.

కేంద్ర నీటిపారుదల సౌకర్యాలశాఖ మంత్రి

హైదరాబాదు, మే 15: కేంద్ర ప్రభుత్వ నీటిపారుదల సౌకర్యాలూ, విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి శ్రీ హాఫీజ్ మహమ్మద్ ఇబ్రహీమ్ జూలైలో ఇక్కడికి వస్తారట.

హెంసపేట సహకార బ్యాంకు కార్యవర్గం

నూనసపేట, మే 18: పట్టణ సహకార బ్యాంకు డైరెక్టర్లు సమావేశమై శ్రీయుతులు కొట్టే బాపన్నశేషు, పేలూరు బండెప్పలను సంస్థ అధ్యక్షులు, ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

మద్రాసు మార్కెటు

వెండి బంగారం ధరలు

మద్రాసు, మే 16:

సవరను (చిల్లరధర)	రు. 74 00
పేటా బంగారం (తులం)	115 25
మూసా బంగారం	రు. 113 75
వండి దిమ్మలురెడి (100తు.)	197-00
వండి చిల్లరధర (తులం)	2-00

వేరుసెనగనూనె

(500 పౌనుల బారువ 1 కి)

మద్రాసు గిడంగివద్ద చిల్లరగా ఎన్ పెల్లర్ 8% యస్. యస్. ఏ. రెడీ రూ 812-00

(బారువ 1 కి రూ 25 ఎక్సైజు పన్ను అమ్మకాల పన్నుతో సహా)

వేరుసెనగపప్పు

(581 పౌనుల బారువ 1-కి)

(ఎండకారపు వేరుశెనగ పంట)

రు. 151

కొబ్బరినూనె

(87½ పౌనుల డబ్బా)

క్వీన్ యం. యస్. రూ 89 00

ఆర్చర్ రూ 88-00

(అమ్మకంపన్ను అదనం)

ఆముదం

500 పౌ॥

పీరుపూరు 825

చక్కెర

(2 కం॥)

ఫ్యాక్టరీ 'ఎస్' } 77-88
పామర్రు కోట }
మదింపు ఎక్సైజ్‌డ్యూటీ 29-12
మొత్తం 107-00

న్యూయార్క్ దూది

జులై వాయిదా ధరలు

న్యూయార్క్, మే 15: న్యూయార్క్ కాటన్ మార్కెట్ ధరలు కేడీగా ఉన్నవి.

వేటి ప్రారంభం ధర	86.46
ముగింపు ధర	86.88

క్రీడారంగం

కాళ్లకూరులో గ్రామాభివృద్ధి ఉత్సవాలు

ఆకీడు, మే 12: జాతీయ విస్తరణ కేంద్రం ఆధ్వర్యాన కాళ్లకూరులో జరిగిన గ్రామాభివృద్ధి ఉత్సవాల సందర్భములో ఏర్పాటయిన వివిధ పోటీలలో ఈ దిగువ పేర్కొన్న జట్టు, వ్యక్తులు గెలుపొందారు. ప్రథమ, ద్వితీయ బహుమతులు పొందారు.

బ్యాడ్మింటన్: ఆకీడు అయ్యన్న మెమోరియల్, కోపలి.

వాలీబాల్: కోపలి జట్టు, కాళ్ళకూరు జట్టు.

చెదురుదు: కాళ్లకూరు హరిజన జట్టు, పి. సి. హెచ్. యల్. నరసింహారెడ్డి జట్టు.

స్కిప్పింగు: కుమారి పాతూరి పద్మలక్ష్మి, కుమారి జోగి భారతిలక్ష్మి.

మ్యూజికల్ చైర్సు: కుమారి పేరేపి శివపద్మలక్ష్మి, కుమారి జోగి భారతిలక్ష్మి.

పత్రికా పోటీ: శ్రీ బి. యస్. ఆర్. సుబ్రహ్మణ్యం, శ్రీ వి.వి.సుబ్బారావు.

ఆరోగ్య శిక్షణ: కొత్తిపల్లి స్వరాజ్యలక్ష్మి, ముదునూరి సత్యనారాయణ.

సంగీతం: శ్రీమతి సి. నిర్మల, కుమారి జోగి భారతిలక్ష్మి.

ఎంబ్రాయిడరీ కుట్టు: శ్రీమతి జి. సరస్వతి, శ్రీమతి కె. సీతారామమ్మ.

లేసుపని: శ్రీమతి వి. సుబ్బాయమ్మ, శ్రీమతి కె. హరినారాయణమ్మ.

పూలు పని: శ్రీమతి జి. సరస్వతి, కుమారి టి. లక్ష్మి.

చేతి పని: శ్రీమతి సి. లీలావతి, శ్రీ ఎ. వెంకటేశ్వర్లు.

ఆకాశవాణి

ఆదివారం, మే 18

హైదరాబాదు
(405.4 మీటర్లు)

ఉ॥ 6-50 సుప్రభాత్ 7 తె. వా. 7-15 భక్తిరంజని 7-45 క. వా. 8 అం. వా. 8-15 హిం. వా. 8-30 సంస్కృతి కార్యక్రమం 8 45 లలిత గాత్ర సంగీతం 9 పిల్లల కార్యక్రమం 9.45 వినోద కార్యక్రమం (హిందీ) 10-15 విరామసంగీతం 10-20 గీతావళి 10-30 టి. వి. విశ్వ వాణి 5 11 శాస్త్రీయసంగీత 10-15 ఎస్. నరహరి: తిల్లా.

మ॥ 12.30 చిత్రజగత్ 12-50 మ. వా. 1 మరాటీలో కార్యక్రమం 1-45 వాద్యవ్రం 1-50 తె. వా. 2 సుగమసంగీత 2-10 ఉ. వా. 2-20 ఆటవిడుపు (మద్రాసునుంచి రిలే) 3 వాతావరణ సూచన.

సా॥ 6 స్థానిక ప్రకటనలు 6.05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామసీమ 7 తె. వా. 7-15 గ్రామసీమ 7-30 కుమారి పిస్సే ఎస్. నరహరి: తిల్లా 8.30 ఆంగ్లప్రసంగం 8-45 సుగమ సంగీత 9 అం. వా. 9-15 ఉ. వా. 9.30 రసమయి: రూపకం (మద్రాసునుంచి రిలే) 9-45 గీతావళి 10 టి. వి. విశ్వవాణి 10.30 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

విజయవాడ
(357.1 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-35 ప్రసారతరంగిణి, 6-40 భక్తిరంజని, 7. తె వా; 7-15 ఎస్. కృష్ణమూర్తి, 7-45 సంగీతశిక్షణ, 8. అం. వా; 8-15 హిం. వా, 8-30 సుప్రభాతం: సంస్కృతి కార్యక్రమం.

మ॥ 1. వాద్యబృందం, 1.30 శాస్త్రీయగాత్ర సంగీతం, 1-40 హిం. వా; 1-50 తె. వా; 2. సుగమసంగీతం 2-20 ఆటవిడుపు (మద్రాసునుంచి రిలే), 8. మిస్సియమ్మ పంక్షి పశ్చిబ్ చిత్రం (మదరాసునుంచి రిలే).

సా॥ 6. స్థానిక ప్రకటనలు, 6.05 ప్రాంతీయవార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమం, 7. తె. వా; 7-15 గ్రామస్థుల కార్యక్రమం; 7-30 డాక్యుమెంటరీ-చిత్రాల సమితి, 7.40 సుగమసంగీతం, 8. పి. కె. పరోజ, 8 30 ఎస్. వెంకటరావు, 9. అం. వా; 9.15 సుగమసంగీత్, 9-30 రసమయి: రూపకం (మద్రాసునుంచి రిలే) 9.45 ద్వారం వెంకటస్వామి నాయుడు: బయోలిన్, 10 బల్లపల్లి సీతాదేవి, 10 30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

మద్రాసు (ఎ)
(319.1 మీటర్లు)

ఉ॥ 6-50 సూర్యకిరణం 6.55 కార్యక్రమ వివరణ (తమిళం) 7కుదిప్పాజలర్ 7 10 వాతావరణసూచన (తమిళం) 7-15 తి వా. 7.30 టి. జ్ఞానాంబాల్.

మ॥ 1 ఆకాశవాణి వాద్యగోష్ఠి 1.30 గీతమంజరి 1.40 హిం. వా 1.50 గీతమాలిక 2 తి.వా 2-10 ఆకాశవాణివికారులు 2-30 భక్తిగీతావళి: పి.ఎస్. కృష్ణమూర్తి, 8 మిస్సియమ్మ పంక్షి పశ్చిబ్ చిత్రం (తమిళం) 4 వాతావరణ సూచన.

సా॥ 5-30 ఎం. కృష్ణమూర్తి అయ్యర్ 6.05 ప్రాంతీయ వా. (తమిళము) 6-15 గానమాలిక 7.15 తి. వా. 7-30 కథాకాలక్షేపం (తమిళం) 8-30 టి. ఎస్. మణి: బయోలిన్ 9-15 ఆకాశవాణి రికార్డులు 9-30 పాశ్చాత్య సంగీతం 10-30 ప్రసార సమాప్తి.

సుబ్రా 5 (బి)
(211.8, 41.82 మీటర్లు)

ఉ॥ 6.50 ఎ వరె 7 తె. వా. 7-15 పాపామలర్ (తమిళం) 8 అం. వా. 8-15 మలయాళి వాణిక 8-30 సుప్రభాతం: సంస్కృతి కార్యక్రమం 8 45 కన్నడ వాణిక.

(211.8, 81-28 మీటర్లు)

మ॥ 1 ఎ వరె 1-30 అం. వా. 1-40 గీతికావారం 1-50 తె. వా. 2 వీణువు 2.20 ఆటవిడుపు 8 ఎ వరె.

(211.8, 49.80 మీటర్లు)

సా॥ 5-30 పాశ్చాత్య సంగీతం 5.50 స్థానిక ప్రకటనలు 6 అం. వా. 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమం 7 తె. వా. 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 సంధ్యాగానం 7.45 లక్ష్మి పటరాజన్ 8-30 ఎ వరె 9 అం. వా. 9-15 సమితి కార్యక్రమం (ఆంగ్లం) 9-30 రసమయి: రూపకం 9.45 పాలమాట్ వి. ఎ. సుందరం 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

కాకినాడ వైశ్య యువజన సంఘం

కాకినాడ, మే 12: పట్టణ వైశ్య యువజన సంఘ సర్వసభ్య సమావేశం నిన్న శ్రీ పి. వెంకటనారాయణ అధ్యక్షతన జరిగింది.

సంఘ కార్యదర్శి శ్రీ గుల్లపూడి బ్రహ్మజీరావు వార్షిక నివేదిక సమర్పించారు. గూడిన కార్యవర్గానికి దిగువ సభ్యులు ఎన్నికయ్యారు: అధ్యక్షుడు-శ్రీ పి. వెంకటనారాయణ, ఉపాధ్యక్షులు-శ్రీ ఎం. సత్యనారాయణమూర్తి; కార్యదర్శులు - శ్రీ యు. లు. బి. బ్రహ్మజీరావు, వి. వెంకటనారాయణరావు; ఆటల కార్యదర్శి - శ్రీ వి. వెంకటసుబ్రహ్మణ్యం; గ్రంథాలయాధికారి-శ్రీ ఎం. సూజేక్యం.

కార్యక్రమ ప్రారంభంలో సభ్యులు, శ్రీ మతి పద్మావాయిడు మృతికి సంతాపం వెల్లడించారు.

జిల్లాకొక క్షయ చికిత్సా కేంద్రం

క్షయ నిరోధానికి ముఖ్యమంత్రి సూచన

హైదరాబాదు, మే 15: ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఇవ్వాళ క్షయ ప్రదర్శన, శిక్షణకేంద్రానికి ప్రారంభోత్సవం జరిపారు. పభికు రహదార్లమంత్రి శ్రీ మందులు నరసింగరావు అధ్యక్షతన జరిగింది.

రాష్ట్రానికి ప్రధానం, దేశానికి అయిదవది అయిన ఈ కేంద్రంలో ఇళ్ళకు వెళ్ళి పరీక్షించేవారికి ఎక్స్‌రే, లెబొరేటరీ సాంకేతిక పనివారికి శిక్షణ ఇస్తారు. పటభిద్రులు కానివారికి, ఆయువారికికూడా పోషణకు ఈ కేంద్రంలో ఏర్పాట్లు వున్నాయి.

ఈ కేంద్రానికి భారతప్రభుత్వం ఎక్స్‌రే పరికరాలు, ప్రపంచ ఆరోగ్య సంస్థ లేబొరేటరీ పరికరాలు ఇవ్వనుమేగాక ప్రపంచ ఆరోగ్యసంస్థ ఒక వైద్యాధికారిని, ఒక ప్రజారోగ్య నర్సును లేబొరేటరీ సహాయకుని ఇచ్చారు. ఇవేగాక ప్రపంచ ఆరోగ్య సంస్థ రెండు ఆటోక్లేవులను, ఒక సూక్ష్మదర్శినిని ఒక స్టేషన్ వాగన్‌కూడా సరఫరాచేశారు.

"భారతదేశంలో క్షయరోగ నిరోధం చాలా పెద్దపని. క్షయ ఒక సాంఘిక వ్యాధి. దారిద్ర్యం దీనికి చాలావరకు కారణం. ప్రజల ఆర్థిక స్థితి బాగుపడితే వ్యాధి తగ్గటానికి కనీసం సూదు దశాబ్దాలైనా తీసుకుంటుంది. ఈ దశలోనే క్షయవలన మరణాలు చాలా ఎక్కువగా వున్నాయి. ఇది తగ్గాలంటే వ్యాధి నిరోధం జరగాలి. అందుకు కనీసం జిల్లా కేంద్రాలలోనైనా చికిత్సకు సౌకర్యాలు ఏర్పాటుకావలసి వుంది" అని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి చెప్పారు.

తండూరులో ఇటీవల జరిగిన దోపిడీలు

మంత్రి తెలుసుకుంటారు

హైదరాబాదు, మే 15: తండూరులో ఇటీవల జరిగిన దోపిడీల వివరాలను స్వయంగా తెలుసుకు నేందుకు ఆంతరంగిక వ్యవహారాలశాఖమంత్రి శ్రీ కె.వి. రంగారెడ్డి ఈ నెల 21నఅక్కడికి వస్తారు. దోపిడీలు జరిగిన తాలూకాలో వాడిచెసిన మూడుగ్రామాలనూ మంత్రి చూస్తారు. ఈ నేరాల విచారణకు ప్రత్యేక పోలీసుల జట్టును నియమించారు. నేరాల దర్యాప్తుకు ప్రత్యేక జిల్లా పోలీసు సూపరింటెండెంటును ఏర్పాటు చేశారు. ఆయన సహాయానికి ఇంకా కొంతమంది ఉద్యోగులను కూడా నియమించారు.

శ్రీదామోదరం సంజీవయ్య

హైదరాబాదు, మే 16: స్థానిక పాలనమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య మే 28 తేదీ మధ్యాహ్నం 8 గంటలకు కోరులో పల్లాండెళ్ళి అరాత్రికి తిరిగి వస్తారు.

మరల 24 తేదీ మధ్యాహ్నం 8 గంటలకు బరంగలువెళ్ళి మంత్రి అరాత్రికే తిరిగి వస్తారు.

కర్నూలు జిల్లా క్రయవిక్రయ సంఘం

ఆదోని, మే 16: జిల్లా క్రయ విక్రయ సంఘ సభ్యులు ఈ నెల 18 కర్నూలు శ్రీ పి. సి. జేమ్స్ అధ్యక్షతన సమావేశమై తమ సంస్థకు శ్రీయుతులు జి. కృష్ణమూర్తి, పి. సత్యనారాయణశెట్టి గారలను అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా ఎన్నుకున్నారు.

కర్నూలు జిల్లాలో 25 గ్రామదానాలు

కర్నూలు, మే 15: పండరీపురంలో ఈ నెల 30 వ తేదీనుంచీ మూడురోజుల పాటు జరుగనున్న సర్వోదయ సమ్మేళనంలో, శ్రీ వినోబాభావేకు ఈ జిల్లా తరఫున 25 గ్రామదానాలను సమర్పించటం జరుగుతుందని భూదానోద్యమ కార్యకర్త శ్రీ హెచ్. శ్రీహరిరావు ప్రకటించారు.

కర్నూలుజిల్లాలో భూవసతిలేని 250 కుటుంబాల వారికి 600 ఎకరాల భూమి పంచిపెట్టారని ఆయన తెల్పారు. దాతలు, విరాళంగా ఇచ్చిన భూములను పంపిణీచేసిన కుటుంబాలకు అవసరం చేయకుండా స్వాధీన పరచాలని విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వ సాంకేతిక పరీక్షలు

కర్నూలు, మే 16: విశాఖపట్నం కేంద్రంలో గత ఏప్రియల్‌లో తివ్రకం, రోడ్డు నిర్మాణం, పర్వతదారులనుచేయటంలో జరిగిన సాంకేతిక పరీక్షల తాలూకు ప్రాక్టికల్ పరీక్షలు మే 21, 22 తేదీలలో ఉదయం 8నుండి 11 వరకు మధ్యాహ్నం 2నుండి 5వరకు మహారాణీ పేటలోని పి. డబ్ల్యు. డి. ఎగ్జిక్యూటివు ఇంజనీరి కార్యాలయం వద్ద జరుగుతాయి.

లాస్‌యాంజెలిస్, మే 15:— అమెరికాలోని విజిక్ పత్రికా రచయితలలో ఉత్తమంగా వారలను సేకరించి పంపేవారికి కాలిఫోర్నియా విశ్వవిద్యాలయం ప్రత్యేక బహుమతులను ఏర్పాటుచేసింది. ఈసారి కు ప్రత్యేక బహుమానం 2కటి హిందూ పత్రిక సలేఖరి అయిన శ్రీ కె. బలరామన్‌కు లభించింది.

రాష్ట్రంలో మరో మూడు వైద్యకళాశాలల ఏర్పాటుకు కృషి

నిధి సేకరణ సంఘ నియామకం

వరంగల్లు, మే 14: ప్రజల సహకారం లభిస్తే కాకినాడు, తిరుపతి, వరంగలు పట్టణాలలో వైద్యకళాశాలలు నెలకొల్పాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తోందని, ఈ సందర్భంలో విరాళాలు సేకరించేందుకు కొందరు అధికారులు అధికారపక్ష్యులతో ఒక సంఘం ఏర్పాటయిందనీ జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ యతిరాజారావు తెల్పారు.

శ్రీ యతిరాజారావు ఈ నిధి సేకరణ సంఘానికి కార్యదర్శిగా నియమితులయ్యారు.

ప్రతి వైద్యకళాశాలల ఏర్పాటుకు ప్రజల వద్దనుంచి రు 15 లక్షలు లేక రు 20 లక్షలు విరాళాలుగా సేకరించి పట్టయితే, కేంద్రప్రభుత్వం మరో రు 50 లక్షలుఇచ్చిన్నట్లు వస్తుందని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోందనీ, కార్యక్రమం మరుగుకుగా పాలేందుకు త్వరలో అన్ని రాజకీయ పక్షాల ప్రతినిధులు, శాసన సభ్యుల సమావేశం జరుగుతుందనీ ఆయన వివరించారు. (స్వ. వి.)

ప్రభుత్వానికి తపాలా సిబ్బంది తోడ్పడాలి

భీమవరం, మే 18: భీమవరం మండలంలోని ఐదు తపాలా సిబ్బంది సంఘాల వార్షిక మహాసభ శ్రీ యస్. యల్. నరసింహం అధ్యక్షతన మొన్న జరిగింది. జనాభా ఇక్కట్ హౌసింగ్ ప్రారంభించేస్తూ పనివారల, సమస్యలు దోషసమస్యలు పరిష్కరించడంలో అధికారులకు పనివారు తోడ్పడాలని, పరిపాలనా రంగంలోనల చిక్కులను అర్థంచేసుకోవాలని కోరారు. వివిధ సంఘాలు ఐక్యంగా మహాసభ జరుపుకోవడం ప్రశంసనీయమన్నారు. శ్రీ వి. వి. రమణరావు పనివారు ప్రభుత్వానికి సహకారమివ్వాలని కోరారు. సోషలిసు సమాజస్థాపనకు అనుగుణంగా కార్మికుల జీవన పరిస్థితుల అభివృద్ధికి శ్రీ యస్. సత్యనారాయణరెడ్డి కొన్ని సలహాలనిచ్చారు. శ్రీ రామకృష్ణయ్య ప్రసంగించారు. అధ్యక్షులు మాట్లాడుతూ సిబ్బంది సంఘాల కార్యకలాపాలలో ప్రభుత్వం జోక్యం కలుగజేసుకోరాదన్నారు. శ్రీ సి. సూర్యనారాయణ వందనమర్పించారు.

సమాజ వికాస కార్యకలాపాలు

ప్రజలు విరివిగా పాల్గొనటానికి పథకం

న్యూఢిల్లీ, మే 15: సమాజ వికాస కార్యక్రమాలలో ప్రజలు యింకా ఎక్కువగా పాలుగొనేట్లు చేయటానికి అధికారులు అడుగుపు తగ్గించేందుకు వీలుగా సమగ్రమైన ఒక పథకం తయారైంది. సమాజ వికాసంపై ఈ నెల 20 నుంచి 24 వరకు ఆలూకొండమీద జరుగనున్న జాతీయ సమావేశం యీ పథకాన్ని పరిశీలిస్తుందని కేంద్ర సమాజ అభివృద్ధిశాఖ మంత్రి శ్రీ యస్. కె. డే చెప్పారు. సమాజవికాస కేంద్రాల అభివృద్ధి కృషిలో బాధ్యతను ప్రజల పరం చేయటం, ప్రస్తుత అభివృద్ధి కార్యక్రమంలో రెండవ రంగాన్ని ప్రారంభించటమేనని వివరించారు:

ఈ పథకం ప్రకారం, గ్రామ కేంద్రంనుంచి, ప్రభుత్వం దాకా, అన్ని స్థాయిలలోను, ప్రజలు పాల్గొంటారని శ్రీ డే తెలియజేశారు.

పంచాయితీలకు సహాయంగా గ్రామాలలో ఉపసంఘాలను ఏర్పాటు చేస్తారు.

సమాజ వికాస కార్యక్రమం గడువును మూడుసంవత్సరాలనీ, కొత్త నిర్ణయం ప్రకారం, యీ కార్యక్రమాన్ని, ఒక్కొక్కటి అయిదేళ్ళ చొప్పున రెండు దశలలో అమలు జరుపుతామనీ మం